


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 26 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 270 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# ఓటు.. ప్రజాస్వామ్యానికి ఊపిరి

- సువిశాల దేశ గతిని మార్చే కీలక ఆయుధం
- సాంఘిక ఆర్థిక సమానత్వానికి ఓటే కీలకం
- ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థాపనకు ఓటు కీలకపాత్ర
- బోథ్ వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ సి ప్రవీణ్ రెడ్డి
- ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి బోనగిరి కార్తీక్

**బోథ్, జనవరి 25 ( ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో జాతీయ సేవా పథకం లో భాగంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే విద్యార్థుల చేత ఓటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి, జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి కార్తీకులు మాట్లాడుతూ ఓటు యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ప్రజాస్వామ్యానికి జీవనాడి ఓటు అని పేర్కొన్నారు. అలాగే సువిశాల భారత దేశ గతిని మార్చే ఎన్నుకునే కీలక ఆయుధం ఓటు అని తెలిపారు. ముఖ్యంగా సాంఘిక ఆర్థిక సమానత్వానికి ప్రజాస్వామ్యుతంగా ప్రాతిపదికగా అవుతుందని ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థాపనకు ఓటు కీలక పాత్ర వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ముత్యం, సతీష్, మహేష్, హరీష్ , దత్తు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యల పై కార్మిక సంఘాలతో ఆర్డీవో , కమీషనర్, చైర్ పర్సన్ తో చర్చలు










### కార్మికుల సమస్యల పరిష్కారానికై అధికారుల హామీ - సమ్మె విరమణ

**బెల్లంపల్లి, జనవరి 25(ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి మున్సిపల్ కార్మికుల సమస్యలపై శనివారం రోజున బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కార్మిక సంఘాలతో బెల్లంపల్లి ఆర్డీవో, మున్సిపల్ కమీషనర్, చైర్ పర్సన్ తో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా రమణ, దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ...బెల్లంపల్లి మున్సిపల్ కార్మికుల వేతనాలు, పీఫ్,ఈఎస్.ఐ మరియు ఇతర సమస్యలు పరిష్కరించాలని 2 రోజులు శానిటేషన్ కార్మికులు విధులు బహిష్కరణ, వాటర్ సప్లై, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఈ రోజు ఉదయం విధులకు వెళ్ళలేదు. అనంతరం సీఐటీయు, తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు సంఘల ప్రతినిధులు ,అధికారులతో చర్చలు జరిగాయి. అనంతరం బెల్లంపల్లి ఆర్డీవో, మున్సిపల్ కమీషనర్ అధికారులు మాట్లాడుతూ.. కార్మికుల పెండింగ్ పీఫ్ డబ్బులను జమ చేస్తాము. వేతనాలు జనరల్ ఫండ్ నుండి వేతనలు వచ్చే విదంగా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎస్కె.యాకుబ్, కాసార్ల రాజలింగు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, నిరటి రాజన్న తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు,చల్లూరి దేవదాస్ సీఐటీయూ మండల కన్వినర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పురపాలక సంఘ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**నిర్మల్ అర్బన్ జనవరి 25 ( ప్రజాజ్యోతి ):** నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పురపాలక సంఘ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో ప్రవేశ పెట్టిన పలు ఏజెండా లో పై చర్చించారు. ముఖ్యంగా నిర్మల్ పట్టణ మాస్టర్ ప్లాన్ G.O 220 రద్దు తీర్మానం ప్రవేశ పెట్టడంతో పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ తో తుల అరుణ్ కుమార్ భేటీ

**బోథ్, జనవరి 25 (ప్ర జా జ్యోతి):** హైదరాబాద్ లోని తెలంగాణా రాష్ట్ర క్రీడ ప్రాధికారిత సంస్థ కార్యాలయంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిని శనివారం ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ మర్యాద పూర్వకంగా భేటీ అయి నట్లు తెలిపారు. తదనం తరం శాలువాతో సత్కరి ంచారు. ఈ సందర్భం గా తుల అరుణ్ కుమార్ తెలుపుతూ రాష్ట్ర యువతకు క్రీడా నైపుణ్యాలు పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా చూడాలని ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో చొరవ చూపెట్టాలని కోరినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా అదిలాబాద్ జిల్లాలో స్థానిక క్రీడా సంబంధింత సమస్యల పట్ల దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## జన్నారం ప్రభుత్వ కళాశాలలో ఓటర్ దినోత్సవం



**జన్నారం జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్ ) :** జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శనివారం మధ్యాహ్నం జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో అధ్యాపకులు ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు దాటిన వారు ఓటరుగా పేర్లను నమోదు చేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పి.శ్రీనివాస్, ఎన్ఎస్ ఎస్ అధికారి బి.కరుణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇళ్లు దగ్ధం.. భారీగా ఆస్తి నష్టం



**జన్నారం జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్ ) :** జన్నారం : జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామ పంచాయతీలోని బిస్వేటగూడెంలో జాడి సురేష్ పెంకుటిల్లు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పూర్తిగా కాలిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జాడి సురేష్ తన ఇంట్లో పూజ గదిలో దీపం వెలిగించారు. ప్రమాదవశాత్తు మంటలు ఇంట్లో వ్యాపించి ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర సామాగ్రి కాలి బూడిద యినట్లు వారు తెలిపారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. సుమారుగా 3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అధికారుల తెలిపారు. జన్నారం తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి, మండల గిర్దావర్ భానుచందర్, పంచాయతీ సెక్రటరీ S. సంతోష్ సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన తక్షణ సాయం వచ్చేలా చూస్తానని తహశీల్దార్ అన్నారు.

## ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ




**బెల్లంపల్లి, జనవరి 25(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా బీతాండూర్ మండలంలో ఎన్నికల ప్రక్రియలో యువత ఓటు హక్కులో పాల్గొనేలా ప్రోత్సహించడానికి జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారని ఇది యువత ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా ఓటు హక్కు ప్రాథమిక హక్కు అనే విషయంపై కూడా దృష్టి పెడుతుందని తాండూర్ తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ అన్నారు శనివారం ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు గుండా యూనియన్ బ్యాంక్ వరకు అక్కడి నుండి ఐబి చౌరస్తా వరకు పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే మరియు కొంతమంది నాయకులు అధికారులు మరియు ఆటో డ్రైవర్ల చే ఓటర్ ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ మండల విద్యాధికారి మల్లేశం ఎంపీవో అనిల్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టిఏ ఏజెంట్ వ్యవస్థ పై ఎస్పీ కు ఫిర్యాదు.

**నిర్మల్ అర్బన్ జనవరి 25 ( ప్రజాజ్యోతి ) :** ఆర్టిఏ ఏజెంట్ వ్యవస్థపై నిర్మల్ జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేసినట్లు స్పందన దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ఇసాక్ అలీ ఓ ప్రకటనలో తెలిపారు. నిర్మల్ రవాణా శాఖ కార్యాలయం అవినీతి అడ్డగా మారిందని తెలిపారు.

## బాలలు ఓటేశారు

**పిల్లలకు ఓటు హక్కు ఎప్పుడు వచ్చింది అని అనుకుంటున్నారా..ఇవి నమూనా ఎన్నికలు (మాక్ పోలింగ్ ).**


**.పిల్లల్లో ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు కురుక్షేత్ర పాఠశాలలో నమూనా ఎన్నికలు నిర్వహించారు**




**బజార్హత్నూర్, ప్రజా జ్యోతి 25 జనవరి :** బజార్హత్నూర్ కేంద్రంలో కురుక్షేత్ర పాఠశాలలో విద్యార్థులకు నమూనా పోలింగ్ నిర్వహించరుతద్వారా ఓటింగ్,ఎన్నికల విధానంపై అవగాహన కల్పించారు విద్యార్థులు ఉత్సాహంగా నమూనా ఎన్నికల్లో పాల్గొన్నారు నామినేషన్లు దాఖలు చేయడం, ఎన్నికల ప్రచారం,బ్యాలెట్ పేపరు ద్వారా ఓటు వేయడం,ఓట్ల లెక్కింపు,ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందిఓటర్లుగా% పోటీ అభ్యర్థులుగా విద్యార్థులు, ఎన్నికల అధికారులుగా ఉపాద్యాయులు వ్యవహరించారు. దీంతో పాఠశాలలో ఎన్నికల వాతావరణం నెలకొందిఎన్నికల తర్వాత కార్యక్రమంలో మండల విద్యాధికారి ,ఎస్సై అప్పారావు , ముఖ్యఅతిథులుగ ఎన్నికల విధానం,ఓటు గొప్పదనం గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ గుప్తా - మండల విద్యాధికారి , ఎస్సై అప్పారావు,పోరెడ్డి శ్రీనివాస్ వైస్ ఎంపీపీ,లక్కం శంకర్ రిటైర్డ్ టీచర్,చిన్నారెడ్డి ,పాఠశాల ప్రిన్సిపాల్ సబ్బిడి నవీన్ కుమార్,యాజమాన్య సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్ష్య పదవి ఎస్.సి లకు ఇవ్వాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏమాజి విన్నపం



**బెల్లంపల్లి, జనవరి 25(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో బారతీయ జనతా పార్టీ బలపడాలంటే జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండు చేశారు. శనివారం రోజున బెల్లంపల్లి లో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో సుమారు ఆరు లక్షల మంది ఓటర్లు ఉంటే అందులో మూడు లక్షల ఓటర్లు దళితులే ఉన్నారని అన్నారు. జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో రెండు బెల్లంపల్లి, చెన్నూరు ఎస్సి లకు రిజర్వ్ చేయబడ్డాయని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ కూడా ఎస్సీలకే రిజర్వ్ అయిందన్నారు. పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గం కూడా ఎస్సిలకే రిజర్వ్ అయిందన్నారు. పార్లమెంట్ పరిధిలో సగం ఓటర్లు దళితులే ఉన్నారని అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే ఆ సామాజికవర్గం బీజేపీలో చేరుతారని చెప్పారు. ఇప్పటివరకు ఉన్నత వర్గాలకు మాత్రమే ఆ పదవి దక్కిందని చెప్పారు. బిజేపి జాతీయ, రాష్ట్ర నాయకత్వం సామాజిక సమతుల్యత పాటిస్తామని, అధ్యక్ష పదవుల్లో దళితులకు, ఎస్టీలకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్తున్నారని, పార్టీ పదవుల్లో వారికే బాధ్యతలు అప్పగించి పార్టీని విస్తరించాలని కోరారు. పార్టీ కోసం పని చేసే వారికే బాధ్యతలు ఇవ్వాలని, పైరవీలు చేసే వారిని పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో దళితులకు బాధ్యతలు అప్పగిస్తే రాబోయే ఎన్నికల్లో బిజెపి మూడు నీయోజక వర్గాల్లో గెలుస్తుందన్నారు. పార్టి జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా దళితున్ని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజి, జిల్లా అధ్యక్షులు కోడి రమేష్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కార్యదర్శి నవీన్, సురేష్, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి క్రి కృష్ణ దేవరాయలు, సీనియర్ నాయకులు అజ్మీర శ్రీనివాస్, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల, న్యాయవాది సంగీత, స్రవంతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్, రాములు , సదానందం తదితరులు పాల్గొన్నారు.

LOSS OF ORIGINAL SALE DEED

I, **PAGADALA NARESH** S/O SHRINIVASULU R/O Sundara puram Village Keshampet Mandal on 15-01 2025 while coming by motor cycle from my Village towards Mandal, I lost my original SALE DEED Document no.394/ 2021 dated 18-01-2021 if anybody finds my document please call me in given no. **8790257888.**

Place: Sundarapuram
Date: 27-01-2025

DECLARANT
PAGADALA NARESH
S/O SHRINIVASULU

DOCUMENTS MISSING

NAME OF THE VENDOR : CH. GANESH S/o Venkat Ram, NAME OF THE VENDEE : EDIGI RAJU S/O Lachanna, Sy.No-115, Plot No-45, Document No: 6459/2014. On date of 20/01/2025 while travelling in mid night. Near Thirumala petrol bunk, Ram Nagar we missed our link sale deed documents.

8341834134

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia. ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

No. Y/C. e-Auction/HYB/2024-25. Date 24.01.2025
PUB/0073

వాణిజ్య ఆదాయ ఒప్పందాలు & ఎన్ఎఫ్ఆర్ ఒప్పందాల కోసం హైదరాబాద్ డివిజన్ ఇ-వేలాన్ని అమలు చేసింది. దాని ప్రకారం, HYB విభాగం ఈ క్రింది కేటగిరీల కోసం ఇ-వేలాన్ని ప్రొపెస్ చేసింది.

| క్ర. సం. | కేటగిరీ | క్యాటలాగ్ నం. | వివరాలు | వేలం తేదీ: | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | MSS-HYB-KRNT-Hlthk-13-24-1 (Misc. స్టాటిక్ సర్వీసెస్-హెల్త్ కియోస్క్ | HYB-MSS-32 | హెల్త్ కియోస్క్ ఇన్‌స్టాలేషన్ నిర్వహణ మరియు ఆపరేషన్ | 30.01.2025 | 11.00 | 11.30 |
| 2 | MSS-HYB-SFX-GZ-71-24-1 (Misc. స్టాటిక్ సర్వీసెస్-గేమింగ్ జోన్) | HYB-MSS-32 | గేమింగ్ జోన్ (బాక్స్ క్రికెట్) ఏర్పాటు | 30.01.2025 | 11.00 | 11.40 |
| 3 | MSS-HYB-ALW-GZ-81-25-1 (Misc. స్టాటిక్ సర్వీసెస్ - గేమింగ్ జోన్) | HYB-MSS-32 | అల్వాల్ రైల్వే స్టేషన్‌లో గేమింగ్ జోన్ ఏర్పాటు | 30.01.2025 | 11.00 | 11.50 |
| 4 | ADVT-EFF-S1-MMTS-24-1 (అడ్వర్‌టైజింగ్- ట్రైన్ ఎక్స్‌టీరియర్ (ఫుల్ ఫేస్) | HYB-PUB-Advt. | హైదరాబాద్ డివిజన్‌లోని MMTS వెలుపలి భాగంలో ప్రకటనల హక్కులు. | 31.01.2025 | 11.00 | 11.30 |
| 5 | ADVT-HYB-LGDH-OH-112-25-1 (అడ్వర్‌టైజింగ్- అవుట్ ఆఫ్ హోమ్) | HYB-ADVT-ESTATE | ఎస్టేట్ ప్రాంతంలో రైల్వే గోడలపై ప్రకటనల హక్కులు | 30.01.2025 | 10.00 | 10.30 |
| 6 | MSS-HYB-LGDH-STGen-84-25-1GZ-71-24-1 (Misc. స్టాటిక్ సర్వీసెస్ - జనరల్) | HYB-MSS-LGDH-01 | లాలగూడ సెంట్రల్ రైల్వే హాస్పిటల్‌లోని ఫుడ్ స్టాల్ OP (కొత్త బ్లాక్) నిర్వహణ | 07.02.2025 | 11.30 | 12.00 |
| 7 | ADVT-HYB-MXT-OSN-92-24-1 (స్టేషన్‌లో ప్రకటనలు) | HYB-PUB-MXT | స్టేషన్లలో ప్రకటనల హక్కుల అవార్డు | 07.02.2025 | 11.30 | 12.00 |
| 8 | పార్కింగ్ | HYB-PRKG-0042 | ఫలక్‌నుమా, సిద్దిపేట, అక్కన్నపేట & మీర్జాపల్లి రైల్వే స్టేషన్లలో 04 స్టేషన్లలో పార్కింగ్ స్థలాల అవార్డు | 08.02.2025 | 12.00 | 12.30 |
| 9 | PnU-HYB-KRNT-Toi-17-24-1 (పే & యూజ్ టాయ్‌లెట్స్) | HYB-PnU-KRNT-3 | కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్‌లో పే అండ్ యూజ్ టాయిలెట్ ఆపరేట్ మరియు నిర్వహణ | 08.02.2025 | 11.00 | 11.30 |

A0097
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 26 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 270 | పేజీలు : 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

## యమునా నదిలో మునిగితేలు

- కేజ్రీవాల్‌పై మండిపడ్డ అమిత్ షా
- హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారు

12

## రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి

- భారత్, ఇండోనేషియాలు అంగీకారం
- మూడు రోజుల పర్యటనపై భారత్‌కు వచ్చిన సుబియాంతో ఆదివారం ఢిల్లీ కర్తవ్య పథ్‌లో గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

12

## అర్హులైన ప్రతీఒక్కరికీ

# సంక్షేమం!



## నేడే నాలుగు పథకాలు ప్రారంభం

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు

పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న సర్కార్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పథకాలను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఇందుకోసం ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్..

అర్హులైన ప్రతీఒక్కరికీ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది.

ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఇప్పటికే మంత్రుల స్పష్టం

హైదరాబాద్, ప్రజా జ్యోతి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది. ఇక ముఖ్యమైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. రేపే (జనవరి 26) తెలంగాణ సర్కార్ ఆ పథకాలను - మిగతా 12లో



## ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు

- పథకాలు అమలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు..
- అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవు
- పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు జరగడానికి వీలేదు
- ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా నాలుగు అమలు జరిగేలా చూడాలి

12



## 76వ గణతంత్ర వేడుకలకు

# సర్వం సిద్ధం

- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ అనే ఇతివృత్తంతో ఈసారి గణతంత్ర వేడుకలు
- ఈసారి ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.



దిల్లీ, ప్రజా జ్యోతి

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత్ తన సైనిక సామర్థ్యాన్ని, ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటనుంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ అనే ఇతివృత్తంతో ఈసారి గణతంత్ర వేడుకలు నిర్వహించనున్నారు. - మిగతా 12లో

## ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకం

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందన్న ద్రౌపది ముర్ము
- ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని వ్యాఖ్య



12



## సంఘర్షణ మన రైతులకు కొత్త కాదు..

# మోసం కాంగ్రెస్ పార్టీకి కొత్తకాదు

- కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన రైతులు బలవన్మరణాలకు పాల్పడుతూనే ఉన్నారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ప్రజా జ్యోతి

తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ హామీల ను నమ్మి మోసపోయిన రైతులు బలవన్మర ణాలకు పాల్పడుతూనే ఉన్నారు. ఇవాళ ఉద యం ఆదిలాబాద్ జిల్లాలో మరో రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సంఘర్షణ మన రైతులకు కొత్త కాదు.. మోసం ఈ కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ - మిగతా 12లో

## వాళ్ల పేర్లు పెడితే

# రేషన్ కార్డులు ఇవ్వం



- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదు
- ఇకపై కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రితో పాటు ప్రధానమంత్రి ఫొటో కూడా పెట్టాల్సిందే
- దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంవోయూలు జరిగాయంటూ జరుగుతున్న కాంగ్రెస్ చేస్తున్న ప్రచారమంతా హంబక్

హైదరాబాద్, ప్రజా జ్యోతి

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. కరీంనగర్‌లో శనివారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల ఫొటోలు పెడితే రేషన్ కార్డులు కూడా ఇవ్వబోమని - మిగతా 12లో

## ఫార్ములా ఈ రేస్ కేసులో

# కీలక పరిణామం

### మరొకరికి ఏసీబీ నోటీస్ జారీ!

హైదరాబాద్, ప్రజా జ్యోతి

ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే, కేటీఆర్ సహా పలువురిని ప్రశ్నించిన ఏసీబీ.. లేటెస్ట్‌గా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఫార్ములా ఈ-రేస్ కేసులో ఎఫ్‌ఈవో కంపెనీకి ఏసీబీ నోటీసులు ఇచ్చింది. ఎఫ్‌ఈవో కంపెనీకి నగదు బదిలీ చేసింది హెచ్‌ఎండీఏ. అయితే ఏసీబీ నోటీసులకు స్పందించిన ఎఫ్‌ఈవో సీఈవో.. నాలుగు వారాల సమయం కోరారు. ఏసీబీ దర్యాప్తు చేస్తున్న ఫార్ములా ఈ-రేస్ కేసులో కీలక పరిణామం - మిగతా 12లో




## ఆయన బతికే ఉన్నారు

- మావోయిస్టుల సంచలన లేఖ
- ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదు
- సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో లేఖ విడుదల



వరంగల్, ప్రజా జ్యోతి

పూజార్ కంకేర్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందించింది. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతిచెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. - మిగతా 12లో

## 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఇటిక్యాల ఎమ్మార్వో ఆధ్వర్యంలో ర్యాలీ



-18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కునువినియోగించుకోవాలి

-ఓటు అనేది ఒక ఆయుధం

-ఓటు అనేది నీహక్కు నీకు ఇష్టమైన వారికి వేసుకోవచ్చు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 25:అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఎమ్మార్వో,ఎంపీడీవో మాట్లాడుతూ..దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని శనివారం 15వ ర్యాలీలో అధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు మన హక్కు,ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే, పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే,ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. ఓటు అనేది ఒక ఆయుధంలాంటిది ఆయుధము ఎందుకు ఉపయోగిస్తారు అనేది ప్రతి ఒక్కరికి తెలుసు కాబట్టి ఓటు అనే ఆయుధంను చాలా జాగ్రత్తగాఉపయోగించాలి విద్యార్థులే రేపటి పౌరులు,అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహనకల్పించేందుకు ర్యాలీ నిర్వహించాడం జరిగింది.ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం,ఓటు హక్కునువినియోగించుకోవాలని తెలిపారు.ఓటు వేయడం ద్వారానే మీవాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చు అని అన్నారు.అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకుకోవాలని, ఆన్ లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని,బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబాటులో ఓటు హక్కును అందరికీ చేరువ చేయడానికి ప్రభుత్వం దూర ప్రాంతాలు,దీవులు లేదా అందుబాటులోకి రాని వంటి ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని గుర్తు చేశారు. ప్రాంతాల్లోకి బోట్ లైన్ల ద్వారా ఓటర్లను చేరుకోవడం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఇంత కృషి చేస్తున్నా,పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదు,పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ,పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు.మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలనితెలిపారు.ఈకార్యక్రమంలోవివిధఅధికారులు,సిబ్బంది,విద్యార్థులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలి



-ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది -జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**నాగర్ కర్నూలు, జనవరి 25ప్రజా జ్యోతి** : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం,జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సంతోష్ పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించి జండా ఊపి ర్యాలీని ప్రారంభించాను.పట్టణంలోని రహదారుల గుండా అంబేద్కర్ చౌక్ దాకా ర్యాలీ నివాహించి ప్ల కార్డులు చేతబట్టి "మన ఓటు-మన హక్కు""వోట్ ఇజ్ యువర్ వాయిస్" వంటి నినాదాలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశభవిష్యత్తు రూపకల్పనలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని,18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటర్గా నమోదు చేసుకొని ఓటు హక్కు ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని,ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశాన్ని పొందుతారని ఇది దేశ అభివృద్ధికి,ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించే సాధనగా పనిచేస్తుందని.ప్రతి ఓటరు బాధ్యతనుగుర్తించి తమ ఓటు వినియోగించుకోవాలని,నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా దేశ భవిష్యత్తును నిర్మించే వారవుతారని అన్నారు.ఓటు హక్కును ప్రతి పౌరుడికి తెలియజేసేందుకు జనవరి 25 2011 నుంచి జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని,భారతదేశం ప్రజాస్వామ్య దేశమని ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన వజ్రాయుధమని దీని ద్వారా ఓటర్లు తమకు సేవచేసే నాయకుడికి ఎన్నుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,డిఆర్డిఏ పిడి ఓబులేసు,ఎస్డిఓ అరుణ రెడ్డి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉంది







### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):** దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని,ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శనివారం15వ,జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కాంప్లెక్స్ నుండి కృష్ణవేణి చౌక్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీకి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీలో అధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు-మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి,ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు.మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే,పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే,ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులు,అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించాడం జరిగింది.ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం,ఓటు హక్కును వినియోగించు కోవడమని తెలిపారు.ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చు,"అని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం17ఏళ్లు నిండినవారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు.అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని,ఆన్‌లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని,బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబాటులో ఓటు హక్కును అందరికీ చేరువ చేయడానికి ప్రభుత్వం దూర ప్రాంతాలు,దీవులు,లేదా అందుబాటులోకి రానివంటి ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని గుర్తు చేశారు.జిల్లాలోని గుర్రం గడ్డ గ్రామం వంటి దివి ప్రాంతాల్లోకి బోట్ లైన్ల ద్వారా ఓటర్లను చేరుకోవడం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు.ప్రభుత్వం ఇంత కృషి చేస్తున్నా,పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదు,పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ,పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు.మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ,అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి,తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆ తర్వాత,ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,బీసీ సంక్షేమ శాఖ మరియు స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సరోజ,వివిధ శాఖల జిల్లా అధికారులు ,సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయడమే ముఖ్య ఉద్దేశం





- ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు
- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

**వనపర్తి, జనవరి 25 (ప్రజా జ్యోతి):** దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయడమే భారత ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మద్రికుంట లోని గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నుంచి నిర్వహించిన భారీ ర్యాలీని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ డి ఓ సి సమావేశ మందిరంలో అందరు " భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము" అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మంచి సమాజాన్ని నిర్మించడానికి ఓటు హక్కు సామాన్యులకు వజ్రాయుధం లాగా పనిచేస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవడమే కాకుండా దానిని వినియోగించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో పేద, ధనిక, కులం, మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరికి భారతీయ ఎన్నికల కమిషన్ ఓటు హక్కు కల్పిస్తుందని, కాబట్టి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 2.8 లక్షల ఓటర్లు ఉన్నారని, అందులో 50 శాతానికి పైగా మహిళ ఓటర్లు ఉన్నారని చెప్పారు. 2023, 2024 లో జిల్లాలో శాసనసభ, లోక్ సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. లోక్సభ ఎన్నికల్లో వృద్ధులు వికలాంగులైన వారికి 205 మందికి హెూం వోటింగ్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల్లో సమర్థంగా విధులు నిర్వహించి, విజయవంతం చేయడానికి పనిచేసిన సిబ్బందిని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం జనవరి 25వ తేదీన ఏర్పడిన నేపథ్యంలో, ఈరోజును జాతీయ ఓటర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. యువ ఓటర్లను ప్రోత్సహించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించడం ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఎన్నికల ప్రక్రియలో భాగం చేసేందుకు ఎన్నికల కమిషన్ స్వీప్ వంటి అనేక కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ ప్రతి సంవత్సరం రెండుసార్లు ప్రత్యేక రివిజన్ కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకొని మంచి సమాజ, దేశ నిర్మాణం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విలేజ్ ఇన్ పార్టనర్షిప్ సంస్థ ప్రతినిధి నాగేంద్ర స్వామి, ట్రాన్స్ జెండర్ రమ్యరెడ్డి, ఆర్డీఏ అధ్యక్షురాలు చిన్నమ్మ థమస్, విద్యార్థులు కూడా ఓటర్ల దినోత్సవం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఓటర్లకు, తొలిసారి ఓటరుగా నమోదైన యువ ఓటర్లకు వారికి, పాత్రికేయ, దివ్యాంగ ఓటర్లకు, మహిళా ఓటర్లకు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు అధికారులు సన్మానం చేశారు. శాసనసభ, లోక్సభ ఎన్నికల్లో ఉత్తమంగా పనిచేసిన ఏఆర్ఓ లకు, ఇతర సిబ్బందికి అదనపు కలెక్టర్లు ప్రశాంసా పత్రాలతో పాటు, మెమంటోలను ప్రదానం చేశారు. అదేవిధంగా, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు, విద్యార్థులు, ఇతర ఎన్నికల అధికారులు, వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు వర్కును ప్రారంభించిన ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 25:** ఎర్రవల్లి మండలం పుటాన్ దొడ్డి గ్రామంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎ,సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్ నిధి నుండి వచ్చిన 5 లక్షల సిసి రోడ్డు వర్క్ ను పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఎర్రవల్లి మండల అధ్యక్షుడు అందెబోయ్ వెంకటేష్.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు భారీ బందోబస్తు:డిఎస్పి నల్లపు లింగయ్య



హెలిపాడ్ స్థలాన్ని,బందోబస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న: డిఎస్పి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి25:** నారాయణపేట జిల్లా కోస్గి మండలం, చంద్రవంచ గ్రామంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి గారు పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కొత్త పథకాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా డిఎస్పీ ఎన్ లింగయ్య, జిల్లా అధికారులు చంద్రవంచ గ్రామ శివారులో హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి, బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీసు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ లు దస్రు నాయక్,రామ్ లాల్, రాజేందర్ రెడ్డి,ఎస్ఐ బాలరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యల సాధన కోసం కృషి చేయాలి: పిడి ఉమాదేవి

**వనపర్తి, జనవరి 25 (ప్రజా జ్యోతి):** జిల్లాలో మహిళల సమస్యల సాధన కోసం కృషి చేయాలని డిఆర్డిఏ పిడి ఉమాదేవి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి డి ఆర్ డి ఏ కార్యాలయంలో భారతీయ మహిళా సమాఖ్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల సంక్షేమం అభివృద్ధికి పలు పథకాల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగస్వాములు కావాలని అన్నారు. మహిళల అణచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల రక్షణకై మహిళలను గ్రామ ప్రాంతాల్లో చైతన్యవంతులను చేయాలన్నారు. మహిళల



పురోగతికి ప్రభుత్వం పక్షాన తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కృష్ణవేణి, గీత, వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, శిరీష నాయకులు శ్రీదేవి, జ్యోతి, పద్మ, తాటిపాముల దేవమ్మ, నీలమ్మ, సీపులి దేవమ్మ, కల్పన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కవి కళాకారుడు మాన్యపు బుజేందర్ కు ఘన సన్మానం



**పాలకుర్తి జనవరి 25 ( ప్రజా జ్యోతి )** అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కవి సమ్మేళనంలో చేనేత కళావెలుగులు అంశంపై చేనేత కలను కాపాడుకుందాం శీర్షికతో మాన్యపు విజేందర్ కవితను చదివి వినిపించారు. వారికి ప్రశంస పత్రం అందజేసి ఘనంగా సన్మానించారని శనివారం వారు తెలిపారు. . ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, అమృత్ కుమార్ జైన్, జేబీ రాజు, బి. మధుసూదన్, సరోజినీ దేవి, విభా భారతి,సి సంజయ్, సురేపల్లి రవికుమార్, వడ్డేపల్లి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో ఘనంగా ఓటర్ దినోత్సవ వేడుకలు.



**రాయపర్తి ,జనవరి 25, ప్రజా జ్యోతి.:** తహశీల్దార్ రాయపర్తి శ్రీనివాస్ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు హక్కు పైన, ప్రజా సామ్య వ్యవస్థ పైన ప్రజలకు, విద్యార్థులకు అవగాహనా కలిగించే విదముగా శనివారం రాయపర్తి మండల కేంద్రంలో మరియు గ్రామాలలో ర్యాలిలు మరియు ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించనైనది .మరియు ఉతమ బి. ఎల్. ఉపేందర్,పెరికవేడు మరియు స్వప్నవీణ మైలారం కు తహశీల్దార్ రాయపర్తి.శ్రీనివాస్ చే ప్రశంస పత్రములు ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నాయబ్ తహశీల్దార్ రాయపర్తి, జెడ్. పి ఎస్ .ఎస్. హెడ్ మాస్టర్ గారే కృష్ణమూర్తి మరియు ఉపాధ్యాయులు, మరియు కిరణ్ కుమారి, సీనియర్ సహాయకులు, చంద్ర మోహన్ ఎం.ఆర్.ఐ.సంధ్య రాణి ఏ. ఆర్ ..ఐ వీరస్వామి సర్వేయర్, బి.ఎల్.ఓ.కే.రామచంద్రయ్య, విజయరాణి, కృష్ణవేణి, కవిత,చంద్రకళ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేయండి



**యంఆర్పిఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ**

**మంగపేట, జనవరి 25(ప్రజా జ్యోతి ):**ములుగు జిల్లా మంగపేట మండలకేంద్రంలో శుక్రవారం పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి విలేకర్ల సమావేశంలో యంఆర్పిఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ లక్ష డప్పుల లాంగ్ మార్చ్ ప్రపంచ చరిత్రలో మునుపెన్నాడు జరగని అతిపెద్ద సాంసృతక ఉద్యమాన్ని నిర్మించాబోతున్న మాదిగల మహా నాయకుడు మాన్య మంద కృష్ణ మాదిగ పిలుపుకు మంగపేట మండలంలో ప్రతి ఒక్క మాదిగ పారిశుధ్య కార్మికులు యువకులు డప్పు సంక్కన వేసుకొని వచ్చి విజయవంతం చేద్దాం అని అన్నారు.30 సంవత్సరాల జాతిని కాపాడుకుంటూ ఏబీసీడీ వర్గీకరణ పోరాటం చేసిన యోధుడు ఆరోగ్య శ్రీ సృష్టికర్త ఎస్సి వర్గీకరణ సారది మంద కృష్ణ మాదిగ పిలుపు చిన్న పెద్ద తేడా లేకుండా డప్పు కొట్టి ప్రతి మాదిగ అన్నలు యుద్దానికి డప్పులు సిద్ధం చేసుకోండి ఫిబ్రవరి 6 నా హైదరాబాద్ కు బయలు దేరండి అని మాదిగల డప్పుల మోతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుండెలు బేధారాలి వర్గీకరణ అమలు చేయాలి అని అన్నారు. యంఆర్పిఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, లంజపెల్లి రవి మాదిగ, ఎంఈఎఫ్ మండల నాయకులు సత్తనపెల్లి అలివేలు మాదిగ,లంజపెల్లి పుల్లయ్య మాదిగ, లంజపెల్లి వెంకటేశ్వర్లు మాదిగ, లంజపెల్లి లక్ష్మి మాదిగ, లంజపెల్లి రాజు మాదిగ, లంజపెల్లి తరుణ్ మాదిగ,గుండెటి సత్యం మాదిగ, లంజపెల్లి సమ్మయ్య మాదిగ పాల్గొన్నారు.

# మండలంలో ముగిసిన గ్రామసభలు.

**రాయపర్తి జనవరి 25,ప్రజా జ్యోతి. :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు శనివారం మండల వ్యాప్తంగా ముగిసాయి. మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో తహసిల్దార్ ఎం. శ్రీనివాస్,జేతురాం తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీ ప్రియ, పానిష్ తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ కూచన ప్రకాష్, దుబ్బ తండ గ్రామం లో బాల దాస్, వాంకుడోత్ తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శృతి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాకేష్, పూర్ణ చందర్, కార్తీక్, పవన్ సాగర్, అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు

**- ఓటరు దినోత్సవం సందర్భంగా వ్యాసరచన,క్విజ్**

**- విజేతలకు బహుమతుల అందజేత**

**మరిపెడ,జనవరి25(ప్రజాజ్యోతి):** పోటీ పరీక్షలతోనే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి వస్తుందని, బాల్యం నుంచే విద్యార్థులు తమ మేథోశక్తికి పదును పెట్టాలని తొర్రుర్ ఆర్డీవో జి.గణేష్ అన్నారు.శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ ఎంఈవో అనితా దేవి నేతృత్వంలో స్తానిక ఆడిటోరియంలో నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీలకు ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో (7 మండలాలు)ఇండోర్ స్టేడియం, మరిపెడలో జరిగిన పోటీల్లో సుమారు 60 మంది విద్యార్థులు 7 మండలాల నుండి పాల్గొన్నారు.అనంతరం వ్యాసరచనలో ప్రభుత్వ పాఠశాలల కేటగిరిలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ రాజోలు,కురవి మండలం,జి.రిషిత, కేజీబీవీ మరిపెడ రెసిడెన్సియల్ కేటగిరిలో ప్రథమ బి.లక్ష్మి ప్రసన్న, మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ డోర్నకల్ ద్వితీయ పి.హర్ష వర్ధన్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరిపెడ,ప్రైవేట్ స్కూల్ విభాగంలో ఎస్. నమృత శ్రీ, సెయింట్ ఆగ్నేస్ స్కూల్, డోర్నకల్ అదే విధంగా ఉపన్యాస పోటీలలో ప్రభుత్వ విభాగంలో ప్రథమ స్థానం కే. వేదవ్యాస్, జడ్పీహెచ్ఎస్ మోదుగుల గూడెం, కురవి..ద్వితీయ ఎన్ స్వరూప,మోడల్ స్కూల్,మరిపెడ ...రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ షేక్ సమ్రీన్ మైనారిటీ స్కూల్,డోర్నకల్,..ద్వితీయ స్థానం డి. వరుణ్,సోషల్ వెల్ఫేర్ స్కూల్,మరిపెడ...ప్రైవేట్ విభాగంలో ప్రథమ స్థానం బి.నిత్య,గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్,మరిపెడ,..ద్వితీయ స్థానం టి. వైష్ణవి,సెయింట్ ఆగస్టీన్,



మరిపెడ విజేతలుగా నిలవగా వారికి ఆర్డీవో జి. గణేష్,తహసీల్దార్ డి.సైదులు బహుమతి,సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా శ్రీశైలం, రామ్మోహన్,శాంసన్ తదితర ఉపాధ్యాయులు, సంధానకర్తలుగా మరిపెడ మండల సీఆర్పీలు వ్యవహారించారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**గార్ల,జనవరి 25 (ప్రజా జ్యోతి) :** గార్ల మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవరణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్,ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తమ ఓటు హక్కును కల్పించు కొన్ని విధంగా కృషి చేయాలని కోరారు.ఎన్నికల సందర్భంలో ప్రతి ఓటర్ల విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఓటర్లను ప్రోత్సహించాల్సి ఉంది అన్నారు.మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము వేసే ఓటుభవిష్యత్తు తరాలకు మేలు చేసే విధంగా పరిపాలన తీసుకు రావచ్చున్నారు. కులమతాలకు బేధాలు లేకుండా పరిపాలన తీసుకురావడానికి ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటర్లకు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ డి రాజు నాగూర్, డాక్టర్ ఎం. రామ్మోహన్ రావు,డాక్టర్ డి. చార్లీ, బి.పున్నం చందర్, డాక్టర్ జి. సుందరయ్య, కె .శ్రీనివాసు,ఎం. వీరన్న బోధనేతర సిబ్బంది అరుణ్ రషీద్,హరికృష్ణ,పద్మ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

**- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్**

**- మూన్య తండాలో వీధి దీపాల ఏర్పాటుపై అభినందన**

**మరిపెడ,జనవరి25(ప్రజాజ్యోతి):**గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,తండా అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావటం అభినందనీయమని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.శనివారం ఆయన మరిపెడ మండలంలోని రేఖ్య తండా జీపి పరిధిలోని మూన్య తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 30వీధి దీపాలను ప్రారంభించారు. జీపీలోని ప్రజల సౌకర్యార్థం కాంగ్రెస్ రేఖ్యతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు లక్పతి నాయక్ తన సొంత ఖర్చులతో ఒక్కొ వీది దీపం రూ.1200లతో మొత్తం సుమారు రూ.50వేలతో ఏర్పాటు చేయటంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. తండా అభివృద్ధి కోసం ముందుకు వచ్చిసౌకర్యాలుకల్పించటంఅభినందనీయమనిఎమ్మెల్యేకొనియాడారు.నియోజకవర్గ వ్యాప్తంగా జీపీ అభివృద్ధికి దాతలు ముందుకు



రావాలని,రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు వృథా ఖర్చులు చేయకుండా జీపీల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,కాంగ్రెన్ నాయకులుబానోతుమనోహర్, వాంకుడోత్ నరేష్,వాంకుడోతురమేష్,బాలు,గుగులోతు శ్రీనివాస్,హనుమా నాయక్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బూత్ స్థాయి అధికారినిగా 'సాజిద'



**ఆత్మకూరు, జనవరి 25 ప్రజా జ్యోతి:**ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సాజిద బేగం ఉత్తమ బూత్ స్థాయి అధికారినిగా ప్రశంస పత్రం అందుకుంది. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అవార్డులను అందించారు. ఎలక్షన్ విధులలో, నూతన ఓటర్లను గుర్తించి ఓటర్లకు సకాలంలో సేవలు అందించినందుకు ఈ అవార్డు అందించారు. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎలక్షన్ అధికారుల చేతుల మీదుగా సాజిదా ప్రశంషా పత్రాన్ని అందుకుంది. ఈ అవార్డు కి సహకరించిన తహశీల్దార్, సూపర్వైజర్ లకు సాజిదా కృతజ్ఞతలు తెలిపింది.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు..

**ఆత్మకూరు, జనవరి 25, ప్రజా జ్యోతి :** ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ పాఠశాల వరకు రెవెన్యూ అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి నూతనంగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లకు ఓటర్ ఐడి కార్డులు అందించారు. అనంతరం హై స్కూల్ నందు విద్యార్థులు, మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఓటు హక్కుని వినియోగించుకోవాలని యువతను ఉత్తేజ పరిచేవిధంగా అవగాహన కల్పించే విధంగా ప్రోగ్రాం ద్వారా అందరికీ ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచేలా చేయుచున్నామని తెలిపారు. 18 సంవత్సరములు నిండిన వారు ప్రతి ఒక్కరు ఓటుని వినియోగించుకోవాలని భారత ఎలక్షన్ కమీషన్ పుట్టిన రోజు కావున ఈ రోజున జరుపుకుంటున్నామని తెలియచేసినారు. ఎలక్షన్ కమీషన్ వారు జారీచేసిన ప్రతిజ్ఞను ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు, రెవిన్యూ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం..



**ఆత్మకూరు, జనవరి 25, ప్రజా జ్యోతి:** ఆత్మకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దాహనం చేశారు. ఈ సందర్భంగా కమలాపురం రమేష్ మాట్లాడుతూ.. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి 10 సంవత్సరములు పరకాలలో రాక్షస పాలన చేసి పరకాల లోని వనరులను సంపదను దోచుకుని కాంట్రాక్టర్ గా అవతారమెత్తి ఎన్నో అక్రమాలకు పాల్పడినారన్నారు. అతనికి తగిన బుద్ధి చెప్పిన ప్రజలు సౌమ్యుడు అయిన రేవూరి ప్రకాష్ రెడ్డి ని గెలిపించారన్నారు. అలాంటి నాయకుడి మీద ఆరోపణలు చేస్తే నియోజకవర్గంలో ధర్మారెడ్డిని తిరగనీయం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ డైరీ సందర్శించిన ఫ్రెంచ్ దేశస్తులు



**భీమదేవులపల్లి జనవరి 25 ప్రజా జ్యోతి....** ముల్కనూర్ మహిళా సహకార డైరీ ని అగ్రిపాస్ అగ్రి టూర్ నుండి 50 మంది ఫ్రెంచ్ దేశస్తులు సందర్శించారు.శనివారం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని మహిళల చే నిర్వహించబడుతున్న ముల్కనూర్ మహిళా సహకార డైరీ నీ ఫ్రెంచ్ నేషనల్స్ సందర్శించి డెయిరి స్థాపన విధానము, డెయిరి వల్ల సభ్యులకు కలుగు లాభాలు, సబ్సిడీ , పాడి పశువుల సంరక్షణ సేవలు తెలుసుకుని, డెయిరి ప్లాంట్ ప్రాసెసింగ్ విభాగం సందర్శించి ప్రాసెసింగ్ , పాల పరీక్ష పద్ధతులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరీ అధికారులు పవర్ ప్రజెంటేషన్ ద్వారా సంఘ అభివృద్ధి విధా నాన్ని వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆ దేశస్తులు ములుకనూర్ మహిళా డెయిరి సక్సెస్ విధానం అభినందనీయం అన్నారు. గేదెల వద్ద నుండి పాలు తీయు విధానము, గడ్డివిత్తనాల సాగు విధానం తిలకించారు. ఈ కారక్రమంలో సంఘ అధికారులతో పాటు ఫ్రెంచ్ దేశస్తులు,రైతులు, సభ్యులు పాల్గొన్నారు.



# ఏబిసిడి సాధనకు డప్పు మోగిద్దాం.

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సైదులు మాదిగ.

**నడిగూడెం, జనవరి 25, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి సాధనకై ప్రతి మాదిగ పల్లె నుంచి డప్పు తో మోగించి హైదరాబాదు నడిబొడ్డున దండోరా వేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ,ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోష మాదిగలు అన్నారు. శనివారం మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుకుల సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆయా గ్రామ కమిటీలను వేశారు. బృందావనపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా కంభంపాటి వెంకన్న, ఉపాధ్యక్షులుగా కంభంపాటి హరినాథ్, ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్, కోశాధికారిగా మాతంగి మాధవరావు ,వేణుగోపా లపురం గ్రామ శాఖ అధ్యక్షు లుగా సంపతి లక్ష్మీనారా యణ, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్య దర్శిగా సంపతి ప్రసాద్, కోశాధి కారిగా సంపతి వెంకన్నలను ఎన్నుకున్నా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా కోకన్వీ నర్ పందిటి నవీన్ కు మార్, ఎమ్మార్పీఎస్ నా య కులు కంభంపాటి శ్రీనివాసరావు, కంభ ంపాటి నాగేశ్వరరావు, సంపతి రవి,లక్ష్మీనారా యణ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.






## -మూహూర్తం ఫిక్స్..!!!

**నిడమనూరు,జనవరి 25(ప్రజాజ్యోతి):**స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్నది. వచ్చేనెల నిర్వహిస్తారా? లేదంటే ఎండాకాలం ముగిసే సమయంలో నిర్వహిస్తారా? అనే చర్చ గ్రామాల్లో మొదలు రాష్ట్రస్థాయి వరకు జరుగుతున్నది. ఇప్పటికే దాదాపు ఏడాదిగా గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్నది. ఏడు నెలల క్రితమే ఎంపీపీ, జెడ్పీ చైర్మన్ల పదవీకాలం పూర్తికావడంతో ఆ పనులు సైతం స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలోనే ఉన్నాయి. దీనికి తోడు రేపటి నుంచి మున్సిపాలిటీలు సైతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి వెళ్లనున్నాయి. దీంతో స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి నెలకొన్నది.

**-రెండు, మూడు రోజుల్లో క్లారిటీ..**గతంలో పలుమార్లు లోకల్ బాడీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహించారు. కానీ, ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచినట్టు ప్రచారం జరుగుతున్నది. ఏ చిన్న విషయం సైతం బయటకు లీక్ కాకుండా జాగ్రత్త పడినట్టు టాక్. ఫారిన్ టూర్ ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన ఆయన.. రెండు, మూడు రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించి క్లారిటీ ఇచ్చే అవకాశం ఉన్నదని సెక్రెటేరియట్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. సీఎం నిర్ణయం ఎలా ఉంటుందోనని అటు అధికారులు ఇటు మంత్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఫైనల్ చేసి ఎన్నికల సంఘానికి సమర్పిస్తే వచ్చే నెలలో గానీ, లేదంటే మే చివరన.. లేదా జూన్‌లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నదని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

**-పథకాలు కలిసివస్తాయనే టాక్..**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీతో పాటు రైతుభరోసా, ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఈ నెల 26న ప్రారంభించనున్నారు. వీటి అమలు సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించనున్నారు. దీంతో ఊరూరా పండగ వాతావరణం నెలకొంటుందనే అభిప్రాయాన్ని కాంగ్రెస్ లీడర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి టైంలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే పార్టీకి రాజకీయంగా ప్రయోజనం కలుగుతుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రైతుభరోసా కోసం రూ.8,500 కోట్లు, ఆత్మీయ భరోసాకు రూ.600 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుతం 3 లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రతి గ్రామంలోనూ మొదటి విడతలో కనీసం 10 మందికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఇంతటి పాజిటివ్ టైమ్ ఉన్నప్పుడు వచ్చే నెలలో పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహిస్తే పార్టీకి మైలేజ్ వస్తుందని టాక్.

**-ఇప్పుడు కుదరకపోతే మే తర్వాతే?**

ఒకవేళ ఎన్నికలు వచ్చేనెలలో నిర్వహించకపోతే మే చివర్లో లేదంటే జూన్‌లో నిర్వహిస్తారనే ప్రచారం ఉంది. ఎందుకంటే మార్చి మూడో వారంలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఆ తర్వాత ఇంటర్ ఎగ్జామ్స్.. అనంతరం పాఠశాల విద్యార్థులకు పరీక్షలు ఉంటాయి. ఆ టైంలో ఎన్నికల నిర్వహణ కష్టతరంగా మారనుంది. అవన్నీ ముగిశాక ఏప్రిల్ చివరలో ఎన్నికలు నిర్వహిస్తే ఎండకాలం ఎఫెక్ట్ ఫలితాలపై ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎంత పకడ్బందీ ఏర్పాట్లు చేసినా తాగునీటి కొరత, కరెంట్ కోతలు సహజంగా తలెత్తుతాయి. అందుకే మే చివరన లేదా జూన్‌లో ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుదనే చర్చ మొదలైంది.

**-రిజర్వేషన్ల ఖరారుకు 3, ఎన్నికల నిర్వహణకు మరో 3 వారాలు....**ఎన్నికల నిర్వహిణకు ముందుగా బీసీ రిజర్వేషన్లను ఫైనల్ చేయాలి. ఆ బాధ్యతలు చూసే డెడికేషన్ కమిషన్‌కు బీసీ కులగణన రిపోర్టును అందించాలి. ఇప్పటివరకు కులగణన రిపోర్టు కమిషన్‌కు అందించారా? లేదా? అనే విషయంపై క్లారిటీ లేదు. ఒకవేళ ఇప్పటికే బీసీ కులగణన లెక్కలు డెడికేషన్ కమిషన్‌కు సమర్పించి ఉంటే రిజర్వేషన్లను ఫైనల్ చేసేందుకు 3 నుంచి 4 వారాల టైం పడుతుంది. రిజ్వర్వేషన్లు ఫైనల్ అయ్యాక షెడ్యూల్ ఇచ్చి, ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి ఎన్నికల కమిషన్‌కు మరో 3 వారాల సమయం అవసరం పడుతుంది.

**-నేటి నుంచి 'మున్సిపల్'లో స్పెషల్ ఆఫీసర్ల పాలన**

రాష్ట్రంలో 130 అర్బన్ లోకల్ బాడీస్ పదవీ కాలం రేపటితో ముగియనుంది. అక్కడ స్పెషల్ ఆఫీసర్లను నియామకానికి మున్సిపల్ శాఖ ఇప్పటికే ఫైల్ సిద్ధం చేసింది. ఎక్కడ ఏ ఆఫీసర్‌ను నియమించాలనే అంశంపైనా కసరత్తు పూర్తి చేసింది. సీఎం రేవంత్ ఆమోదం పొందిన వెంటనే జాబితాను అధికారులు ప్రకటించనున్నారు. చిన్న మున్సిపాలిటీలకు ఆర్డీవో స్థాయి అధికారి, పెద్ద మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు అడిషనల్ కలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించే అవకాశముంది. ఒకవేళ అధికారులు సరిపోకపోతే వివిధ విభాగాల్లో హెచ్‌ఓడీలుగా పనిచేస్తున్న అధికారులను సైతం ప్రత్యేక అధికారులుగా నియమించే చాన్స్ ఉన్నది.

## క్షయ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలి.



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25(ప్రజాజ్యోతి):**క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి,తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా త్వరగా కోలుకోవచ్చని డాక్టర్ శివ ప్రసాద్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 20వ వార్డు జమ్మిగడ్డలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం,బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.మందులు సకాలంలో వాడితే క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవచ్చన్నారు.అనంతరం రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో 20 వ వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్,ఎల్ టి సుష్మ,సూపర్వైజర్ ఏకస్వామి,ఏఎన్ఎం సువర్ణ,ఆశ వర్కర్లు ఉమా,రజిత,బైన భాయ్, అంగన్వాడి టీచర్ పద్మ, ఆయమ్మ భద్రమ్మ పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు.

**చిట్యాల జనవరి 25 ప్రజా జ్యోతి :** చిట్యాల మండలంలో పెద్దకాపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి మైల సత్తయ్య ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించిన రిటైర్డ్ జడ్జి గుంటోజు గోవర్ధన చారి మాట్లాడుతూ ఈ ఉమామహేశ్వర దేవాలయం అభివృద్ధికి నాపాటు ప్రముఖులు తమతమ శక్తి మేరకు విరాళలు అందించి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. రానున్న రోజుల్లో ఈ దేవాలయం నిత్య పూజలు అందుకోవాలని అందుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు టీచర్ తాటి చంద్రమౌళి, ఉప్పల రవీందర్, కుర్ర సత్తయ్య , సిలివేరు నరసింహ,మోరా రాములయ్య, నరసింహ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు షాకింగ్...



### -ఆదివారం సుక్క...ముక్కా బంద్..

**నిడమనూరు ,జనవరి 25(ప్రజాజ్యోతి):**వీకెండ్ వచ్చిందంటే.. చాలా మంది మందు, విందుతో ఎంజాయ్ చేస్తుంటారు. అలాంటి వారికి ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఆదివారం(రేపు) మద్యం, మాంసం దుకా ణాలు మూతపడనున్నాయి. తిరిగి సోమవారం ఉదయం తెరుచుకోనున్నాయి. జనవరి 26న 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో వైన్ షాపులు, మాంసం విక్రయించే దుకాణాలు బంద్ చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేశాయి.అంతేకాదు, ఈరోజు రాత్రి నుంచే జంతువులను వధించకూడదని సూచించాయి. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాయి. అన్ని పట్టణాల్లో కూడా ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో మద్యం ప్రియులు శనివారం నుంచే షాపుల ముందు క్యూ కట్టారు. ముందుగానే తమకు కావాల్సిన మద్యం బాటిళ్లను కొనుగోలు చేసుకుని ఇంటికి తెచ్చుకుంటున్నారు. సాధారణంగా జాతీయ పర్వదినాలైన జనవరి 26, ఆగష్టు 15, గాంధీ జయంతి వంటి దేశానికి సంబంధించిన ప్రత్యేకమైన రోజుల్లో ప్రభుత్వం మద్యం, మాంసం విక్రయాలను బంద్ చేస్తుంది.



## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఆకట్టుకున్న స్వపరిపాలన దినోత్సవం వేడుకలు..



**నడిగూడెం, జనవరి 25, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నా యి. విద్యార్థులే జిల్లా కలెక్టర్ ,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, డీఈవో, ఎంఈఓ, హెచ్ఎం ,కరస్పాండెంట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయ వృత్తి, బోధనపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన కరస్పాండెంట్ మహేష్ పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య సైదులు హర్ష రాంబాబు రమ్య మల్లికా , రజియా,లక్ష్మీ వైదేహి జ్యోతి నాగమణి త్రివేణి విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో జాతీయ ఓటర్ దినోత్సవం ప్రతిజ్ఞ.



**నడిగూడెం ,జనవరి 25, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో 75 వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా అధికారులు శనివారం ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మహిళా ఓటర్లకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,బి ఎల్ వో లు పాతకోట్ల కొండలమ్మ, పందిరి సవిత, ఎలుగూరి కవిత, ఓటర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం







**కోదాడ టౌన్, జనవరి 25 ( ప్రజా జ్యోతి):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల అంతర్రాష్ట్ర రవాణా చెక్ పోస్ట్ వారి ఆధ్వర్యంలో బాలాజీ నగర్లో గల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం ట్రాఫిక్ నిబంధనలు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రోడ్డు ప్రమాదాలు ,నివారణ, రోడ్డు భద్రత పాటించవలసిన నియమాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మద్యపానం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని ఇట్టి నేరాలకు మూడు నెలలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన ,ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ అవగాహన సదస్సులో ,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్. రాజ మహమ్మద్, కే.శ్రీనివాస్, షేక్ జిలాని, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ,సంపత్ గౌడ్ , పాఠశాల నిర్వాహకులు నాగజ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది , కానిస్టేబుల్స్ , జానకిరామ్, ఉప్పయ్య, సిబ్బంది నాగేశ్వరరావు, కొండల్,కోటి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## టీజీవిపి నూతన కాలమాని ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ విద్యార్థి పరిషత్ 2025 నూతన క్యాలెండర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి మరింత కృషి చేయాలని విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలని తెలిపారు. సామాజిక అంశాల పైన, న్యాయపరమైన అంశాల పైన, అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి విద్యార్థులలో ఆ అంశాలపై చైతన్యం తీసుకొచ్చి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి విద్యార్థి సంఘంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సజ్జనం భానుచందర్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్, బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసలే నగేష్ ,నగర అధ్యక్షుడు అఖిల్ చారి, సుజిత్, వీరేష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## 38వ నేషనల్ గేమ్స్ డి సి డి ఎం గా ఈగ సంజీవరెడ్డి.



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖాండ్ లో జరగనున్న నేషనల్ గేమ్స్ కు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి డిప్యూటీ చీఫ్ డి మిషన్ గా నియమితులయ్యారు. తెలంగాణ నుండి ఇద్దరిని డిప్యూటీ చీఫ్ డి మిషన్ లుగా నియమించగా జిల్లాకు చెందిన ఈగ సంజీవ్ రెడ్డి నియమితులవడం విశేషం.జాతీయ క్రీడలకు డిప్యూటీ చీఫ్ డి మిషన్ గా ఈగ సంజీవరెడ్డి ని ఎంపిక చేయడం పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగన్న, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, జిల్లా కార్యవర్గం క్రీడా సంఘాల బాద్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ముగిసిన "బార్" అసోసియేషన్ క్రీడాపోటీలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీలు శనివారం ముగిసినట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. క్రికెట్, చెస్,క్యారమ్స్, షెటిల్ పోటీలలో న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య స్నేహపూర్వకంగా జరిగినట్లు తెలిపారు. శనివారం నిజామాబాద్ నగరంలోని నాగారం స్టేడియంలో న్యాయమూర్థులు, న్యాయవాదుల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో న్యాయమూర్తుల జట్టు మొదట బ్యాటింగ్ చేసి మొత్తం పది ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన న్యాయవాదుల జట్టు 92 పరిగులు చేసి ఓటమిపాలు అయింది. విజేతలకు రిపబ్లికన్ డే న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ముఖ్యఅతిథిగా పాల్గొనే కార్యక్రమంలో బహుమతుల ప్రధానం జరుగుతుందని జగన్ అన్నారు.

## ఈసీ సమావేశంలో ఆర్థిక లావాదేవీలు



### -అంతర్జాతీయ ఓటర్ దినోత్సవం పట్ల అవగాహన

**రాజంపేట, జనవరి 25 (ప్రజా జ్యోతి) :** రాజంపేట మండల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐబీ కార్యక్రమాలపై చర్చ జరిపి, మండల సమాఖ్యలోని 252 మంది సభ్యులను గ్రామ సంఘాల్లో చేర్చడం జరిగింది. పుస్తకాల లోపాలను తక్షణమే తనిఖీ చేయాలని సూచించారు. బ్యాంకు అనుసంధానంతో 26.26 కోట్ల రూపాయల రుణాలను 100 శాతం లక్ష్యంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. శ్రీనిధి రుణాలు వేగంగా అందజేయడం, అలాగే నిల్వలైన రుణాలను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. వ్యాపార స్థాపనల లక్ష్యాలను కూడా 100 శాతం పూర్తిగా సాధించినట్లు తెలిపారు. అంతర్జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, గ్రామ సంఘాల ప్రతినిధులు, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, సాయిలు, భాగయ్య, రమేష్, స్వామి, అకౌంటెంట్ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థ పునాది







### ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరు గుర్తెరగాలి
### జాతీయ ఓటరు దినోత్సవంలో కలెక్టర్ పిలుపు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 25 : ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థ పునాదిగా నిలుస్తోందని, దీనిని గుర్తెరిగి ప్రతి ఒక్కరు ఎంతో విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం, వీడియో క్లిప్ ద్వారా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సందేశం వినిపించారు. తదుపరి ఓటర్లతో...ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎన్నికల్లో 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, నలభై శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు ఇంటి నుండే ఓటు వేసే వెసులుబాటు కల్పిస్తూ ఓట్ ఫ్రమ్ హెూమ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, ఆయా పార్టీల వారు ప్రచార అనుమతుల కోసం ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకునేలా అనుమతుల ప్రక్రియను సులభతరం చేసిందన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను గమనిస్తే ప్రజలు ఫిర్యాదు చేసేందుకు వీలుగా సి-విజిల్ వంటి యాప్ లను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందని అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగుతున్న ఓటింగ్ వ్యవస్థ వల్ల అధికార మార్పిడి ప్రక్రియ సాఫీగా జరుగుతోందని, ఇది దేశాభివృద్ధికి కూడా దోహదపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎంతో కీలకమైన ఎన్నికల ప్రక్రియ నిరాటంకంగా జరిగేందుకు అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ఎన్.సీ.సీ క్యాడెట్లు తదితరులు సైతం తమవంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఇదివరకు ఏడాదికి ఒక పర్యాయం చేపట్టేదని, ప్రస్తుతం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. 17 సంవత్సరాల వారు కూడా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుంటే, వారికి 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటరు జాబితాలో పేరు నమోదు చేయడం జరుగుతుందని సూచించారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా పలువురి నుండి వచ్చిన అభ్యర్థనలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటూ ఈ.సీ.ఐకు ప్రతిపాదిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రజలు ఎవరైనా సరే కలెక్టరేట్ తో పాటు సహాయ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను సంప్రదించి ఎన్నికలతో ముడిపడిన అంశాలపై తమ సలహాలు, సూచనలను అందించవచ్చని తెలిపారు. ముఖ్య అతిథి వికాస్ మీనా, అదనపు కలెక్టర్ అంకిత్ లు మాట్లాడుతూ, స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని, నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అనే భావన ఎంతమాత్రం సరికాదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగిం చు కుంటున్న 80 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లు నాగుల సాయమ్మ, కొట్టూర్ ఇందిరా, అవధూత భూమయ్య, మెరుగు ఒడ్డెమ్మ, అంకం సుశీల, వై.నర్సయ్యలను ఘనంగా సన్మానించారు. అదే విధంగా కొత్తగా నమోదైన యువ ఓటర్లు నబీలా నూరిన్, లోకేష్ గౌడ్ అంబటి, షేక్ సుమేర్, సయ్యద్ అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ ఇర్ఫాన్, రాచర్ల భవన్ కుమార్ లకు కొత్త ఓటరు ఐ.డీలను అందించి సత్కరించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా స్వీప్ అధికారి సురేష్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, ఎన్.సీ.సీ క్యాడెట్లు, పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

### అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 25** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని




సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజంపేట ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన ఆరోగ్య పర్యవేక్షకులు



### ఆరోగ్య సేవలపై సమీక్ష, మెరుగుదల సూచనలు

**రాజంపేట, జనవరి 25 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకులు మంజూర్, గంగమణిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఉపకేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించి, వాటి పనితీరును మెరుగుపరచాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రధానాంశాలు: చిన్నపిల్లల టీకాలు, గర్భిణీ మహిళల నమోదు వంటి కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల్లో వైద్య సేవలపట్ల అవగాహన కల్పించేందుకు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఆరోగ్య ఉపకేంద్రంలోని అన్ని కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సిబ్బందికి సూచనలు: ఉపకేంద్ర పనితీరును మరింతగా మెరుగుపరచి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా వైద్య సేవలను నిర్వహించాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం ప్రతి ఒక్కరికి సమానంగా అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయ ఓటరు దినోత్సవం ఓటు హక్కు పరిరక్షణకు ప్రతిజ్ఞ

### -ప్రజాస్వామ్యానికి ప్రతి ఓటు ముఖ్యమని అదనపు కలెక్టర్ వి.విక్టర్

**రాజంపేట (కామారెడ్డి), జనవరి 25: (ప్రజా జ్యోతి) :** ఓటు హక్కు విలువను కాపాడాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం 2025ను భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ: అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని, నిజాయితీ పరులకు ఓటు వేయడం ద్వారా సమర్థమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చని అభిప్రాయపడ్డారు. పోలింగ్ శాతం పై విశ్లేషణ పట్టణాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉండగా, పల్లెల్లో పోలింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. చదువుకున్నవారు తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్ల గణాంకాలు 2024లో దేశవ్యాప్తంగా 99 కోట్ల మంది




ఓటర్లుగా నమోదు చేసుకోగా, వీరిలో 66 కోట్ల వ ంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వివరించారు. 1950లో భారత ఎన్నికల సంఘం ఏర్పాటైందని, 2020 నుండి జాతీయ ఓటరు దినోత్సవాలు జరుపుతున్నామని తెలిపారు. మానవహారం % ప్రతిజ్ఞ:నిజాంసాగర్ చౌరస్తా వద్ద విద్యార్థులచే మానవహారం ఏర్పాటుచేసి, అదనపు కలెక్టర్ వి.విక్టర్ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. పుం స్కారాల పంపిణీ వ్యాసరచన, వక్తృత్వ




పోటీలలో ప్రతిభ కనబర చిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, మెమెంటోలు అంద జేశారు. వయో వృద్ధులు, యువ ఓటర్లు, థర్డ్ జెండర్‌లను శాలువాలతో సత్కరించారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, టీఎన్జీఓ మరియు టీజీఓ ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటు పై అవగాహన ర్యాలీ.. ఓటు ప్రతి ఒక్కరి ఆయుధం



## నర్సాపూర్ ఆర్డీవో మైపాల్

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**ప్రతి ఏటా జనవరి 25న భారతదేశ జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ పేర్కొన్నారు.శనివారం నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ సిబ్బంది మరియు బిఎల్ఓ సూపర్వైజర్లకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఆర్డిఓ మైపాల్ సందర్శించి పలువుని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజా ప్రతినిధులు,కళాశాల ప్రధానోపాధ్యాయుల సహకారంతో పట్టణ ప్రజలకు ఓటర్లకు ఓటు యొక్క ప్రాధాన్యత కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.భారత ఎన్నికల సంఘం ప్రకారం ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు,దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు ప్రోత్సహించేలా ర్యాలీ కార్యక్రమం నిర్వహించమని పేర్కొన్నారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి,ఓటు ప్రతి ఒక్కరికి ఆయుధమని తెలియజేశారు.ఆర్టీవో వెంట నర్సాపూర్ తాసిల్దార్ శ్రీనివాస్,నయబ్ తాసిల్దార్ మహేష్,రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు







## ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి

## 18 ఏళ్లు నిండిన యువ ఓటర్లు ఖచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ( ప్రజాజ్యోతి )** ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం, ఓటరు అవగాహన కార్యక్రమ ర్యాలీ ని స్థానిక పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా స్టేడియం లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ఎన్నికలు చేపట్టామన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి మండలంలో ఓటు హక్కు గురించి ఓటరుకు అవగాహన కల్పించామని వివరించారు.జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్ ల ద్వారా, ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా, ఓటరు యాప్ ద్వారా, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్త ఓటరుగా, అలాగే ఎవరికైనా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కూడా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు.ఈ ఏడాది థీమ్ వచ్చేసి నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ సూర్ (Nothing like Voting.. I Vote for Sure) అనే నినాదంతో ప్రజాస్వామ్యంలో ఓటుకు మించి ఏదీ లేదు. ఖచ్చితంగా నేను ఓటు వేస్తాను అనే ఉద్దేశమని పేర్కొన్నారు. భారతదేశం.. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలతో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగాఅవతరించిందన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. రాబోయే పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత, వివిధ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా పాల్గొనాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది శక్తిమంతమైన ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా బాధ్యతగా ఓటును వేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ సిటిజన్స్ ను పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు.బూత్ స్థాయి సిబ్బందికి మెమెంటో లతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. వ్యాసరచన, వక్తృత్వ రంగోలి పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రము, షీల్డ్ బహుమతులు అందించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్తమ సేవలందించిన సిబ్బందినీ ప్రశంసా పత్రం తో సత్కరించారు. ఓటరు దినోత్సవం నేపథ్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై పాడిన పాటలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్ డిఆర్ఓ, భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ విభాగం డిప్యూటీ తాహసిల్దార్ నవీన్, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, సీనియర్ సిటిజన్స్ , వివిధ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,వయోవృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు చరితార్థులు గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## అయన రామభక్తి అమోఘం అని కొనియాడారు.

## చదువు రానివారితో కోట్లాది రామ నామాలు లిఖింపజేసిన ఘనత రామకోటిదే



**రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి:** భద్రాచల దేవస్థానమే అపర రామదాసుగా కీర్తించి సన్మానించిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజును శనివారం నాడు గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ నామమే ప్రాణమని నమ్మి నేడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికాలాంటి ప్రాంతాలలో సైతం రామ నామాలను లిఖింపజెపిస్తూ వారికీ ఆధ్యాత్మిక మార్గం వైపు తీసుకెళ్తున్న రామకోటి రామరాజు జీవితం ధన్యం అని కొనియాడారు. చదువు రాని వారితో సైతం కోట్లాది సంఖ్యలో రామ నామాలను లిఖింప జేసిన ఘనత రామకోటి రామరాజుదే అన్నారు. ఆయన గత 25సంవత్సరాలనుండి చేస్తున్న నిర్విరామ సేవలు అమోగం అని ప్రత్యేక సన్మాన ప్రతం అందజేసి ఘనంగా సన్మానించారు.

# ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రవికుమార్



**మెదక్ (ప్రజాజ్యోతి ) :** విద్యార్థుల మనసు అనేది ప్రాథమిక స్థాయిలో చాలా చురుగ్గా ఉంటుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెదక్ మేనేజర్ రవికుమార్ స్పష్టం చేశారు.శనివారం నాడు హవేలీ ఘనపూర్ మండలం ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు . పిఎంశ్రీ కింద ఎంపిక కాబడిన ఉన్నత పాఠశాల కుచన్ పల్లి పీఎం శ్రీ లో భాగంగా ప్రధానోపాధ్యాయులు ఎన్ మధుమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెదక్ మేనేజర్ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా భవిష్యత్తులో విద్యార్థులు ఎలా స్థిరపడాలో మరియు ఉన్నత విద్యను అభ్యసించడానికి గల మార్గాలను క్షుణ్ణంగా వివరించారు .దాన్ని ఒక ఆయుధముగా వాడుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఆయన కోరారు.వేరే ఇతర విషయాలపై దృష్టి సాధించకుండా విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మరియు 10వ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో ఎలా సంసిద్ధం కావాలో ఆయన వివరించారు, మరియు విద్యార్థి దశలో ముఖ్యమైన దశ పదవ తరగతి అని ఎలాంటి భయాందోళనలకు కూడా కాకుండా విద్యార్థులు పట్టుదలతో రాబోయే 50 రోజులు కష్టపడి చదివి మంచి ప్రతిభ కనబరచాలని ఆయన కోరారు స్వామి వివేకానంద మరియు విద్యావేత్తల జీవితాల ఆదర్శ జీవితాలను ఆదర్శం తీసుకొని ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు చెప్పారు. తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.మధుమోహన్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా ముఖ్యమని ప్రతి సబ్జెక్టు పై విశ్లేషణాత్మకంగా మరియు ప్రయోగాత్మకంగా ఆలోచన చేసి నైతిక విలువలను పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, సుకన్య, శ్రీనివాస్, ఎల్ మల్లారెడ్డి,రాజేందర్, కొండల్ రెడ్డి,సంతోషి కుమారి, త్యార్లా శ్రీనివాస్, చక్రపాణి గంగమణి కృష్ణవేణి మేడం శశి కుమార్ భరత్ , వినోద్ సందీప్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓహెూ ఇండియా ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**చిన్నకోడూర్ , జనవరి 24 (ప్రజా జ్యోతి):** మండల పరిధి గోనెపల్లి గ్రామంలోని శనివారం ఓహెూ ఇండియా ఆధ్వర్యములో సన్ రైజ్ హాస్పిటల్ సహకారంతో హెల్త్ క్యాపు నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మధు నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల బాగోగుల కోసమే హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరూప, పంచాయతి కార్యదర్శి జ్యోతి ,ఓహెూ ఇండియా రీజినల్ మేనేజర్లు రామకృష్ణ, రాజు, సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్ ధనలక్ష్మి, ఓయ్ ఇండియా ప్రతినిధులు శిల్పరాజ్, శంకర్ నిఖిత,రేష్మ,రఘు, సంతోష్,డాక్టర్ ల బృందం పాల్గొన్నారు.

# రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో అనార్హుల పేర్లు రావడం పట్ల తహసిల్దార్ కు వినతి పత్రం



## రాయపోల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి

**రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి :** గ్రామసభలలో అనర్హుల పేర్లు జాబితాలో ప్రకటించడం పట్ల తీవ్రస్థాయిలో ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయని బిజెపి రాయపోల్ మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. శనివారం రాయపోల్ తహసిల్దార్ కార్యాలయంలో అర్హులకే ప్రభుత్వ పథకాలు అందించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేసే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు నాలుగు పథకాలలో నిజమైన అర్హులకే అందించాలన్నారు. ఇటీవల గ్రామాలలో జరిపిన గ్రామసభలో అనర్హుల పేర్లు జాబితాలో రావడం పట్ల ప్రజలు అధికారులను నిలదీసి గ్రామసభలను అడ్డుకున్నారు. చాలా గ్రామాలలో గ్రామసభలలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ రసాభాసగా కొనసాగాయి. ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసమే నూతన పథకాలను ప్రవేశపెడుతున్నామని చెప్పుకోవడం కాదు, అది ఆచరణలో ఉండాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో గుంట భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీలకే అందిస్తామని చెప్పి జాబితాలో మాత్రం భూమి ఉన్న మహిళల పేర్లు రావడం విడ్డూరమన్నారు. జాబితాలో పేరు ఉన్న మహిళల పేరు మీద కాకుండా వారి కుటుంబ సభ్యుల పేర్లు మీద భూములు ఉన్నాయన్నారు. అలాగే జాబ్ కార్డు ఉండి 2023- 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ పనిచేసి ఉన్న వారికే పథకం వర్తిస్తుందనే నియమాన్ని తీసివేసి జాబ్ కార్డు కలిగి ఉండి భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపచేయాలన్నారు. ఈ నాలుగు పథకాలలో కూడా పారదర్శకంగా నిజమైన అర్హులకే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, ఆర్మీ సెల్ జిల్లా కన్వీనర్ నీల చంద్రం, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం, మాజీ మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కరుణాకర్, నాయకులు భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కృష్ణ, గణేష్, నరేష్ గౌడ్, వెంకట్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

## అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్





**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 25,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు . ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా తాసిల్దార్లను అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడా నికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదా రుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అరచేతిలో మూడు అంగుళాల మువ్వన్నెల జెండా

## చిత్రించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు



**రాయపోల్ జనవరి 25 ప్రజా జ్యోతి:** అరచేతిలో మూడు అంగుళాల మువ్వన్నెల జెండాను ఘనతంత్ర దినోత్సవం సందర్బంగా శనివారం నాడు అద్భుతంగా చిత్రించి దేశభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్బంగా మాట్లాడుతూ మూడు రకాల పప్పు దినుసులు ఎర్రపప్పు, బియ్యం, పెసర్లు ఉపయోగించి తయారు చేశానన్నాడు.

# రాష్ట్రంలో నే ఆదర్శ మున్సిపాలిటీగా అమీన్ పూర్

**-పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకం కావాలి..**

**అమీన్ పూర్ పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే**





**పటాన్ చెరు(ప్రజాజ్యోతి) :** మున్సిపల్ పాలకవర్గం నిరంతర కృషి.. ప్రజల భాగస్వామ్యంతో అమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని పటాన్ చెరుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న అమీన్ పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ శరవేగంగా విస్తరించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామని తెలిపారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం చేశామని తెలిపారు..మున్సిపల్ పరిధిలో 80 శాతం పైగా అభివృద్ధి చేశామని పాలకవర్గ సభ్యులు తెలపడం సంతోషకరమైన విషయమని అన్నారు. పదవులు ఉన్న లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే సమయం వచ్చినప్పుడు ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ లు కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం





**రాయికోడ్ జనవరి 25 (ప్రజా జ్యోతి) :** రాయికోడ్ మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అధికారులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు నీల్చొని ప్రతి ఒక్కరూ ప్రాథమికంగా విలువైన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అధికారుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు కలిసి ప్రధాన వీధిలో ప్లే కార్డ్స్ చేతిలో పట్టుకొని ఓటు హక్కు వినియోగం నినాదాలు చేస్తూ ఊరేగింపుగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, డిప్యూటీ ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంపీడీవో షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది






**- ఎమ్మెల్యే టిఆర్ఆర్**

**పరిగి, జనవరి 25 (ప్రజాజ్యోతి):**జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం పరిగి ఎమ్మార్వో ఆఫీస్ నుంచి గాంధీ చౌక్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని దీని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ?టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి ఓటును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# దేశ పురోగతిలో యువతే కీలకం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత**

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**




**చేవెళ్ల జనవరి 25(ప్రజా జ్యోతి):**దేశ పురోగతిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచన లతా అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కాంచనలత పాల్గొని వారు మాట్లాడుతూ... ఓటు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. 17 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకొని వారి బాధ్యతను తెలియజేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కలిగిన పౌరుడు సరైన ప్రజా నాయకుని ఎన్నుకునే హక్కు కలిగి ఉన్నారని తెలియజేశారు. నాయకుడికి విలువలు విద్యకు శీలం ధనమునకు దానగుణం కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ఉపాధ్యాయులు అధ్యాపకేతర సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అలాగే ప్రధానమంత్రి ఉష ఫండ్స్ తరపున కళాశాలకు ఐదు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని దీనితో కళాశాల మొదటి రెండవ అంతస్తు భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిబాబు కవిత డాక్టర్ విజయలక్ష్మి డాక్టర్ తులసి విష్ణు ప్రియ వేణుగోపాల్ అతిథి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించినా యూత్ కాంగ్రెస్ నాయకులు



**కొడంగల్ జనవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జెడ్పి హై స్కూల్ లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీను , దౌల్తాబాద్ మండల అధ్యక్షులు మహిపాల్ మరియు రవి శివరాం సింగ్, గోపాల్, కృష్ణ తదితరులతో కలిసి పాఠశాల, పాఠశాల పరిసరాలను వంటగదిని సందర్శించి అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల ఎలా ఉంది టీచర్స్ పాఠాలు చెబుతున్నారా లేదా తెలుసుకొని మధ్యాహ్న భోజనం ప్రభుత్వ నిబంధనల మేరకే విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పి హై స్కూల్ %ఎవీ% శ్రీహరి రెడ్డి , ఉషాన్న , మరియు సహచర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన దుండిగల్ పురపాలక సంఘం చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ 27వ వార్డు తాండా-1 లో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బంజారా భవనము మరియు రూ.18 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి.రోడ్డును నిర్మాణ పనులకు శంకుస్థపన చేసిన పురపాలక సంఘం చైర్- పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అనంతరం గాగిల్లాపూర్ గణేష్ నగర్ కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో సిసి రోడ్ మరియు రూ.22 లక్షల వ్యయంతో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులు శంకుస్థాపన చేశారు. దుండిగల్ తాండలో రూ.20 లక్షలు సీసీ రోడ్డు, గాగిలాపూర్ తాండా2 లో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, రూ. 35 లక్షల వ్యయంతో అంతర్గత డ్రైనేజీ, రూ.5 లక్షల వ్యయంతో మహిళా భవనం, రూ.5 లక్షలు వ్యయంతో గ్రేవీ యార్డ్ సుందరికరుణ పనులకు శంకుస్థాపన చేశారు. లిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేసామన్నారు. మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేసామన్నార్. గడిచిన ఐదు సంవత్సరాలలో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి జరిగిందని ఈ అభివృద్ధికి సహకరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద , కౌన్సిలర్లు, కాలనీ అసోసియేషన్ సంఘాలు, ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి అనేది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని మనం చేసిన పనిని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ కోర్ర శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కుంటి నాగరాజు, సుధాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీబాయి, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, జగన్ నాయక్, యాల్. శంకర్ నాయక్, భీమ్ సింగ్, వెంకటేష్ నాయక్, మోర అశోక్, ప్రేమ్ సింగ్, గడిల ప్రవీణ్, నరేందర్ నాయక్, ప్రవీణ్ నాయక్, సురేష్, సీతన్, నరేందర్ నాయక్, మోహన్ నాయక్, హనుమంతు నాయక్, రోషన్, ప్రసాద్, సోను, రాకేష్ నాయక్, రెడ్యా నాయక్, మహిళా నాయకురాలు శాంతాబాయి, లక్ష్మి, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్మన్ కల్వ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



**ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం**

**అధ్యక్షులు పండుగ నర్సింలు**

**ఉపాధ్యక్షులు మొగులయ్య కన్మన్ కల్వ**

**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 25 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కన్మన్ కల్వ గ్రామంలో గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పండుగ నర్సింలు, ఉపాధ్యక్షులు మొగులయ్య,ప్రధాన కార్యదర్శి పెద్ద నరసింహులు, సంయుక్త కార్యదర్శి,కేశవులు,చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య,మాట్లాడుతూ ఫిబ్రవరి 7.న లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు చెన్నయ్య,ఉపాధ్యక్షులు చెన్నయ్య ,శ్రీను,వెంకటేష్,గ్రామ కమిటీ సలహాదారులు చంద్రయ్య, ఆంజనేయులు,లింగం,ఆనంద్,నరేందర్ రాజు,చిన్నయ్య,సోషల్ మీడియా.అరవింద్,రమేష్,మరియు కమిటీ సభ్యులు .జైపాల్, రాజు రవి,గిరి,గోపాల్,ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ప్రపంచ చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం మైలురాయిగా నిలుస్తుంది

**:ఓయూ జెఏసి నేత దరువు అంజన్న**

**మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం : మేకల నరసింహ**

**బీసీ సంఘాలు మద్దతివ్వడం హర్షనీయం: దుడ్డు రాహుల్**

**భారీగా తరలిన బిసి,దళిత సంఘాల నేతలు**



**కుత్బుల్లాపూర్ జనవరి 25(ప్రజా జ్యోతి ):** గత 30 సంవత్సరాలుగా ఎస్సీ మాదిగ,మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలని జరుగుతున్న పోరాటం ధర్మబద్ధమైనదని ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న అన్నారు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మలో చౌరస్తాలో జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, 1994న మొదలైన ఉద్యమం నేటికీ నిరంతరంగా కొనసాగుతున్న వైనాన్ని ఆయన కొనియాడారు, 30 సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎందరో మాదిగ వీరులు అమరులయ్యారని వారి త్యాగం వృధా కాదని రేపు జరగబోయే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ దానికి అంకితమని ఆయన అన్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని నేడు ఏర్పడ్డ తెలంగాణ లో సైతం అందరూ ముఖ్యమంత్రులు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు సంఘీభావం తెలిపారని మొన్న జరిగిన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అందరికంటే ముందు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కు మద్దతు పలికారని ఆయన అన్నారు, రేపు ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే లక్ష డప్పులు- వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసి మాదిగ మాదిగ ఉపకులాల బీసీ ఎస్సీ ఎస్టీ ల ఐక్యత చాటుదామని ఆయన ఉపన్యసించారు. డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల నరసింహ మాట్లాడుతూ, మాల మాదిగలు అయినా మనం ఎవరి వాటాలు వాళ్ళం పంచుకొని అన్నదమ్ములుగా కలిసిందామని అన్నారు, ఫిబ్రవరి 7న జరిగే మహాప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలోని డప్పు కళాకారులందరూ పాల్గొని తమ దరువును మోగించాలని పిలుపునిచ్చారు, ఉద్యమకారుడు దుడ్డు రాహుల్ మాట్లాడుతూ, మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి బీసీ సంఘాలు మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కు సారథ్యం వహిస్తున్న దరువు అంజన్న త్యాగం గొప్పదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆనంద్, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డప్పు రామస్వామి, జర్నలిస్టు,తొండ వెంకట్, తిరుపతన్న, జర్నలిస్ట్ సాయిరాజ్, రజక సంఘం రాష్ట్ర నాయకురాలు అంజలి, బుడ్డోళ్ళ అశోక్,హేమంత్ లాలయ్య, బహుదూర్ పల్లి అంజన్న, లింగప్రసాద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారులిఎస్సీ ఎబిసిడి వర్గీకరణ - ధర్మమైనదిలి

:ఓయూ జెఏసి నేత దరువు అంజన్న ....మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

: మేకల నరసింహాబీసీ సంఘాలు మద్దతివ్వడంహర్షనీయం: దుడ్డు రాహుల్....భారీగా తరలిన బిసి,దళిత సంఘాల నేతలు గత 30 సంవత్సరాలుగా ఎస్సీ మాదిగ,మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలని జరుగుతున్న పోరాటం ధర్మబద్ధమైనదని ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న అన్నారు, ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మలో చౌరస్తాలో జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, 1994న మొదలైన ఉద్యమం నేటికీ నిరంతరంగా కొనసాగుతున్న వైనాన్ని ఆయన కొనియాడారు, 30 సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎందరో మాదిగ వీరులు అమరులయ్యారని వారి త్యాగం వృధా కాదని రేపు జరగబోయే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ దానికి అంకితమని ఆయన అన్నారు,

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని నేడు ఏర్పడ్డ తెలంగాణ లో సైతం అందరూ ముఖ్యమంత్రులు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు సంఘీభావం తెలిపారని మొన్న జరిగిన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అందరికంటే ముందు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కు మద్దతు పలికారని ఆయన అన్నారు, రేపు ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే లక్ష డప్పులు- వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసి మాదిగ మాదిగ ఉపకులాల బీసీ ఎస్సీ ఎస్టీ ల ఐక్యత చాటుదామని ఆయన ఉపన్యసించారు.

డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల నరసింహ మాట్లాడుతూ, మాల మాదిగలు అయినా మనం ఎవరి వాటాలు వాళ్ళం పంచుకొని అన్నదమ్ములుగా కలిసిందామని అన్నారు, ఫిబ్రవరి 7న జరిగే మహాప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలోని డప్పు కళాకారులందరూ పాల్గొని తమ దరువును మోగించాలని పిలుపునిచ్చారు, ఉద్యమకారుడు దుడ్డు రాహుల్ మాట్లాడుతూ, మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి బీసీ సంఘాలు మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కు సారథ్యం వహిస్తున్న దరువు అంజన్న త్యాగం గొప్పదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆనంద్, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డప్పు రామస్వామి, జర్నలిస్టు,తొండ వెంకట్, తిరుపతన్న, జర్నలిస్ట్ సాయిరాజ్, రజక సంఘం రాష్ట్ర నాయకురాలు అంజలి, బుడ్డోళ్ళ అశోక్,హేమంత్ లాలయ్య, బహుదూర్ పల్లి అంజన్న, లింగప్రసాద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మినరల్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, జనవరి 25 (ప్రజా జ్యోతి):** చొప్పదండి నవోదయ విద్యాలయంలో మినరల్ ప్లాంట్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ప్రారంభించారు. వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ప్లాంట్ ను విద్యాలయానికి పూర్వ విద్యార్థులు బహుకరించగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన నమూనా ఓటు వినియోగ పద్ధతి కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి మంగతాయారు, పూర్వ విద్యార్థులు వాసుదేవ రెడ్డి, రాజబాబు, విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**చొప్పదండి, జనవరి 25(ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఎలక్షన్ విధానం పై అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, విధిగా ఎలక్షన్లో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ , ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్ పంతగాని అనిల్ కుమార్, వెంగల హరిప్రసాద్, అధ్యాపకులు జగన్, రాజేశం, సతీష్, కృపాకర్, అనూష, మౌనిక, రేఖ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటర్స్ డే



**చొప్పదండి ,జనవరి 25 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్స్ డే నిర్వహించారు.ప్రిన్సిపల్ శరత్ బాబు ఓటు ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ఓటర్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఇందులో తెలుగు అధ్యాపకురాలు ఎన్ఎస్ఎస్ అధికారి సబితా రాణి , వైస్ ప్రిన్సిపల్ శరత్ చంద్ర ప్రకాష్, శ్రీధర్, శ్రీనివాస్ , మనోహర స్వామి, భరణి, రాజమౌళి, రాజశేఖర్, కొండయ్య శ్రీనివాస్ , రాజేందర్ రెడ్డి ఐలయ్య, హారిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుకరణ



**చొప్పదండి, జనవరి 25 ( ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యం- ఓటర్ భాగస్వామ్యం అనే అంశంపై వ్యాసరచన ,వక్తృత్వ పోటీలలో గెలుపొందిన చొప్పదండి విద్యార్థులకు కరీంనగర్ ఆడిటోరియంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, మెప్మా పీడీ వేణుమాధవ్ సర్టిఫికెట్లు బహుకరించారు. వ్యాసరచన పోటీలో ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థిని పూసల సాయి కీర్తన,వక్తృత్వ పోటీలో చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు) విద్యార్థి శ్రీ రుత్విక్ మండల స్థాయిలో ఎంపికయ్యారు. వీరిని మండల విద్యాధికారి, ఆర్న కొండ జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్, హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి అభినందించారు.

# త్యాగధనుల స్మరణలో 76 వ వసంతంలోకి సంపూర్ణ స్వరాజ్యం

- లాహెూర్ వేదికగా 1930లో సంపూర్ణ స్వరాజ్య తీర్మానం
- 1947 ఆగస్టు 15న బ్రిటిషర్ల పాలనకు ముగింపు
- 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా భారత్

**రామగిరి, జనవరి 25 (ప్రజాజ్యోతి) :** వ్యాపారం కోసం దేశానికి వచ్చిన ఆంగ్లేయులు.. నాటి భారతావని లోని పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకున్నారు. దేశంలోని రాజులు, సంస్థానాధిపతుల మధ్య ఉన్న అనైక్యతను ఆసరగా చేసుకుని క్రమంగా పాలనపై పట్టుసాధించారు. అనేక రాజ్యాలు, సంస్థానాలుగా ఉన్న భారతావనిని., విభజించు పాలించు విధానం అవలంభించి., అధికారం హస్తగతం చేసుకున్నారు. దాదాపు 2 శతాబ్దాలకు పైగా ఆంగ్లేయుల పాలనలో ఉన్న భరతమాతకు.. సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది ధన, మాన, ప్రాణత్యాగాలు చేశారు. అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. అయితే, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.. అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు. సరదాగా ఇంటి పట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనూ కాలక్షేపం చేస్తారు. కానీ, దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను ఈ రోజు ఎంత మంది స్మరిస్తున్నారు? జాతీయ సెలవు రోజున ఎంత మంది వారి ఆదర్శాలను వల్లించుకుంటున్నారు? దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై ఎవరైనా సర్వే నిర్వహిస్తే సిగ్గుతో తలదించుకునే విషయాలు బయటపడతాయి...

**రిపబ్లిక్‌డే జనవరి 26నే ఎందుకు? :**

అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించింది. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.



కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. కానీ, దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహెూర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా పూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న ఆనాటి రాజకీయ నేతల వైఖరిని జలియన్ వాలా బాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. నాడు సుభాష్ చంద్రబోస్, రాజాజి లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి సంపూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయినీ కల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు, రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం -1935 పూర్తిగా రద్దయ్యింది. ఆ రోజున భారత్ సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. కొన్నేళ్ల తర్వాత లౌకిక అనే పదం వచ్చి చేరింది. బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా నియమించారు. రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చు చేశారు. భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ, అందులోని అనేక అంశాలను ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. ఇక, తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన పాత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఢిల్లీలోని కర్తవ్య పథ్ వరకూ ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. వీదేశీ పాలన పూర్తిగా అంతరించి, అధికారాన్ని అప్పగించిన గురుతులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకుని ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

# జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు బిసిల ఆరాధ్య దైవం, ఆదర్శ దంపతులైన సావిత్రిబాయి-జ్యోతిబాపూలె దంపతుల విగ్రహాలఆవిష్కరణ

**జగిత్యాల జనవరి 25 ( ప్రజా జ్యోతి )** బీసీ సంక్షేమానికి వారికి ఎనలేని సేవలను అందించడం జరిగింది. మొదటి ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి మహిళ వంతులకు ఒక్క శక్తిగా, ఆదర్శంగా నిలిచింది అని ఘనంగా నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు శ్రీలత-రామ్మోహన్ రావు, హరి అశోక్ కుమార్, మానాల కిషన్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బొమ్మిడి నరేష్ కుమార్, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి, అనుమల్ల సంజయ్ సామ్రాట్ బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, అశోక్, బాలే శంకర్, సంపత్, దుమల రాజ్ కుమార్, శ్రీ మంజరి, ఉపాధ్యాయ, కుల సంఘాల నాయకులు,



వెల్గొండ పద్మ కూడా ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి, A1 చారిటబుల్ ట్రస్ట్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్లు, నాయకులు, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరూ పొందాలి:ప్రిన్సిపాల్ వేణు




**కొడిమ్యాల,జనవరి 25,(ప్రజాజ్యోతి):**జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులతో కలిసి కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి,ఓటుపై అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.తిరుపతి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 25, ప్రజా జ్యోతి:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 23వ వార్డులోని శనివారం వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వార్డు ఓటర్లచే ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ వార్డులోని మూడు బూతుల బి.ఎల్.ఓ ఓటర్ల తో ఓటు హక్కును వినియోగించుకున్న సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ ఓటర్లతో ప్రతిజ్ఞ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వై నియోజకవర్గ నేత ఓజ్జల శ్రీనివాస్, బి.ఎల్.వోలు బయ్య పద్మ, లహరి, అమల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ చేస్తా



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి, జనవరి 25 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండేటట్లు అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పాలకవర్గం పదవీ విరమణ, ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి వివాదాలు లేకుండా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరిగాయని అన్నారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తూ ప్రశాంతంగా తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న పాలకవర్గాన్ని అభినందించి సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు వార్డులలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ నాగరాజు, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, ఎస్ ఐ అనూష, మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్లు,కాంగ్రెస్‌నాయకులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీలో చేరికలు



**సుల్తానాబాద్, జనవరి 25(ప్రజా జ్యోతి):** బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు ఆరెపల్లి జయకర్ బాబు బి ఎస్ పి కి రాజీనామా చేసి శనివారం ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో ధర్మసమాజ్ పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అంతేకాకుండా మండలంలోని ఐత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన న్యాతరి లచ్చయ్య బీఎస్పీకి రాజీనామా చేసి ధర్మసమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు ముఖేష్, పెద్దపల్లి పట్టణ ధర్మసమాజ్ నాయకులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్ నిర్ణయించే ఆయుధం ఓటు..

## కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్..

**తల్లాడ(వైరా), జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్):** స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 జనవరి 25 నుండి ప్రతి సంవత్సరము ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని, చెప్పిన అబ్రహం లింకన్ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది, అని దేశ రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే సాధనం అని అన్నారు. ప్రజల




భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం అని ఉన్నతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 326 మనకు ఓటు హక్కు కల్పించిందని, ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటు ఒక విలువ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే




ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పి ఓ. లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, నాగలక్ష్మి, నరేంద్ర, చైతన్య పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సంజీవరెడ్డి భవన్-ఖమ్మం విలేఖరుల సమావేశంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారనీ ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత ప్రజాపాలన అందిస్తున్న ప్రజాపాలన దేనని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా పరిస్థితి తీసుకెళ్లి, రాష్ట్రాన్ని పదేళ్ల పరిపాలనలో పూర్తిగా ధ్వంసం చేసినారనీ ఆ విధ్వంసకాండ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూ మీరు చేసిన అప్పులకు ప్రతినెల వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని ప్రభుత్వాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ ప్రజలకు పథకాలు అందించుకుంటూ ముందుకు నడుస్తుంది అలాంటి ప్రభుత్వంపై బి ఆర్ఎస్ నాయకులు ద్వంద వైఖరితో మాట్లాడడం గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొట్టడం ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం, అనేక గందరగోళాలని సృష్టిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త మీ అందరికీ కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ప్రజలు బుద్ధి చెప్పారు



అయినా మీరు మారట్లేదు ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానేసి ప్రజలకు ఏం కావాలో ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని మెలగాలని హితవు పలికారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు కలిసి కట్టుగా రెండు కళ్ళలాగా పనిచేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని మొదటి స్థానంలోకి తీసుకు రావటానికి అనుక్షణం కష్ట పడుతున్నారని,ఆర్థిక లోటు వున్న కానీ వాటిని అధిగమించి ముందుకు సాగుతున్న రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాలి మాటలు మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర పరిస్థితిని పదేళ్ల పరిపాలనలో అతలాకుతలం చేసి ఆర్థికంగా దెబ్బతీసి రాష్ట్రాన్ని దోచుకు తిన్న బిఆర్ఎస్ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని చూసి మింగుడు పడక కారు కూతలు కూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించినారు. ..ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ సభ్యులు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు,కామేపల్లి పిఏస్ సి ఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ఐ ఎన్ టి యు సి, మహిళా, సేవాదళ్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ వై పాషా, జిల్లా OBCసెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి సూర్యనారాయణ, నగర ఐ ఎన్ టి యు సి ,ఓబీసీ సెల్ అధ్యక్షులు నరాల నరేష్,బాణాల లక్ష్మణ్,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల మహాసభను జయప్రదం చేయండి..అమర్లపూడి శరత్.




**సత్తుపల్లి జనవరి25 ప్రజా జ్యోతి. :** ఇల్లందులో జరుగు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను,ఈ నెల 31న మహాసభను ఏర్పాటు చేస్తున్నామని,టియుసిఐ జిల్లా నాయకులు,పిఎస్సి డబ్ల్యు రాష్ట్ర నాయకులు అమర్లపూడి శరత్ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం గత 25 సంవత్సరాలుగా కార్మిక సమస్యలపై ఆందోళన నిర్వహించిందని, చాలీచాలని వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు లేక, ప్రభుత్వ రంగ సంస్థల సింగరేణి సంస్థలు కాంటాక్ట్ కార్మికుల బతుకులు కొట్టుమిట్టాడుతూనే ఉన్నాయని, గత ప్రభుత్వ కాలంలో ఒక్క ప్రయాస వేతన కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదని,గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని, అధికారం వచ్చి సంవత్సర కాలం పూర్తవుతున్నప్పటికీ వేతనాలు పెంచలేదని వారు అన్నారు. సింగరేణి లాభాలలో వాటా 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులైన సోలార్ తదితర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కార్మికులకు ఇంతవరకు ఇవ్వలేదని,సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న జీవోను అమలు చేయడం లేదని, సింగరేణిలో 30 సంవత్సరాలు పైగా సింగరేణి వే బ్రిడ్జిలు వద్ద పనిచేస్తున్న,బొగ్గు లారీ లోడింగ్,అన్లోడింగ్ ట్రాన్స్పోర్ట్,నర్సరీ సులబ్ వంటే ఎన్నో విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించడం లేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే గతాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యం రూపొందించుకునేందుకు లక్ష్యంతో జనవరి 31న ఇల్లందులో జరుగు రాష్ట్ర రెండో మహాసభకు కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగరాజు, దిలీప్,చందు,వెంకటేష్,రవి సురేష్,కుటుంబరావు తదితరులున్నారు.

# ఓటే వజ్రాయుధం ప్రిన్సిపల్ చలసాని హరికృష్ణ.




**సత్తుపల్లి జనవరి25 ప్రజా జ్యోతి. :** జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ విద్యార్థులకు అవగాహన సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఓటే వజ్రాయుధంగా, ఎవరిని ఎన్నుకోవాలో నిర్ణయించుకునే ప్రత్యేక మన హక్కు అని, నీతి నిజాయితీగా వ్యక్తులను ఎన్నుకునేందుకు ఇచ్చిన మనకు మంచి అవకాశం అని అన్నారు. అనంతరం విద్యార్థులచే ఓటు ప్రతిజ్ఞ చేపించారు. ఓటు గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురుకు వారు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ రామచంద్రరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# దివికి ఏగసిన అరుణ కిరణం..



**కొత్తగూడెం, జనవరి 25 ప్రజాజ్యోతి :**సిపిఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య గారు కొద్ది సేపటి క్రితం హార్ట్ స్ట్రోక్ తో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. సుజాతనగర్ నందు రేపు అంత్యక్రియలు జరుగుతాయి. పార్టీ సభ్యులు సానుభూతిపరులు అన్ని వర్గాల ప్రజలు అంత్యక్రియలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

# రక్తదానం ప్రాణదానం తో సమానం



**పాల్వంచ, జనవారి 25 (ప్రజా జ్యోతి ):**రక్తదానం ప్రాణ దానంతో సమానం అని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాల్వంచ పట్టణం అంబేద్కర్ సెంటర్ లో ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ స్మార్ట్ సహకారంతో మేనేజర్ పెద్దపల్లి మహేష్, ఉలవపూడి వెంకట గౌతమ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కొత్వాల ప్రారంభించారు,ఈ సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలిపారు,శిబిరాన్ని ఏర్పాటు చేసిన రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులను అభినందించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని,ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరూ మరో పది మందికి రక్తదానం ఆవశ్యకతను తెలియజేయాలని కొత్వాల అన్నారు,కొత్వాల ను సత్కరించిన రిలయన్స్ మార్ట్ ఉద్యోగులు

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన కొత్వాల ను కాంగ్రెస్ నాయకులు రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ తల్లి దేవాలయం మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, కాల్వ దేవదాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఉలవపూడి రాము, ఉలవపూడి నవీన్,కందుకూరు రాము,పులి సత్యనారాయణ, గంధం నరసింహారావు,అజ్మీర రమేష్, వై మహేష్, గంధం సతీష్,స్క కాసిం,బాలు,రిలయన్స్ స్మార్ట్ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పోటీల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ.

**సత్తుపల్లి జనవరి25 ప్రజా జ్యోతి.:** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దేశిరెడ్డి రఘుపతి రెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 22,23 తేదీలలో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లాల స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్, అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ గేమ్స్ లో సాయిస్ఫూర్తి కళాశాల విద్యార్థులు అనేక ఈవెంట్స్ లో విజయం కైవసం చేసుకున్నారు. ఈ మీట్ లో ఉమ్మడి జిల్లాకు చెందిన 8 కళాశాలలో పాల్గొన్నాయి. బాలుర వాలీబాల్ పోటీల్లో వరుసగా మూడుసార్లు ప్రథమ స్థానం సాధించి హ్యాట్రిక్ కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం, టేబుల్ టెన్నిస్ ప్రథమ స్థానం, చెస్ ద్వితీయ స్థానం, బ్యాట్మెంటన్ సింగిల్ అండ్ డబల్ రన్నర్స్, బాలికల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం లాంగ్ జంప్ బాలికల ప్రథమ స్థానం,బ్యాట్మెంటన్ సింగిల్ అండ్ డబల్ రన్నర్స్, 200 మీటర్ల ద్వితీయ స్థానం, షార్ట్ పుట్ లో ద్వితీయ స్థానం, జావలిన్ త్రో లో ద్వితీయ స్థానం, డిస్కషన్ త్రో తృతీయ స్థానం, ఇవే కాకుండా గతంలో కూడా అనేక విషయాలు కైవసం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వాలీబాల్ బాలురు, బాలికలు టేబుల్ టెన్నిస్ డబల్ బాలురు, లాంగ్ జంప్ బాలికలు ఫిబ్రవరి నెలలో 3,4 వతేదీల్లో



జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగు పోటీల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ ఊటుకూరు శేషారత్నకుమారి మాట్లాడుతూ సాయిస్ఫూర్తి పాలిటెక్నిక్ విభాగం విద్యార్థులు మాత్రమే ఎక్కువ విజయాలు సాధించి,ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేశారు అని తెలిపారు. ఫిబ్రవరిలో ఆటల పోటీలో మరెన్నో విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విజయ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలతో పాటు దేశభక్తి ని కూడా పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల డీన్ తోమ్మంద్రు రాంబాబు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉత్పత్తి పెంచడంలో కార్మికులు సమిష్టిగా కృషి చేయాలి

## (హెచ్ -142) యూనియన్ డైరీ ని ఆవిష్కరించిన కేటీపీఎస్ ఏడవ దశ సీఈ పాలకుర్తి వెంకటేశ్వరరావు

**పాల్వంచ, జనవారి 25(ప్రజా జ్యోతి ):** విద్యుత్ ఉత్పత్తి చేయడంలో కార్మికులు ముఖ్య భూమిక పోషించాలని కేటీపీయస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142 ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2025 " విద్యుత్ కార్మిక డైరీ"ను, క్యాలెండర్ ను, టేబుల్ టాప్ క్యాలెండర్ ను చీఫ్ ఇంజనీర్ పి వెంకటేశ్వరరావు తన ఛాంబర్ లో ఆవిష్కరించారు ,ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కెవి రామారావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వెంకట్ రెడ్డి,నాయకులు



ఎస్ శ్రీనివాసాచారి డి సత్యరాజ్ స్టీవెన్ వెంపటి వెంకటేశ్వర్లు షేక్ సయ్యద్ పబ్బు శ్రీహరి,ఎస్ నాగభూషణం టి కోటేశ్వరరావు,ఎం శివరాం, ఉపేందర్,లక్పతి,రాములు, బాబురావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**బూర్గంపాడు,జనవరి25,(ప్రజా జ్యోతి):** 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు అన్నారు. శనివారం సోంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఓటు హక్కు కొరకు మండల రెవెన్యూ కార్యాలయం, బిఎల్ఓ లకు దరఖాస్తులను అందించాలని తెలిపారు. అంతేకాకుండా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రకటించి ప్రశంసా పత్రాలు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు,ఉపాధ్యాయులు శారద, లక్ష్మి,దేవి గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంగన్వాడి టీచర్ గోపోజి దేవామణి,గ్రామ పెద్దలు బొరెం సంపత్ కుమార్,పెంకె నాగేంద్రబాబు,నస్కూరి క్రాంతి కుమార్, పండగ రాములు,పండగ ఉదయ్ కిరణ్, పెంకే దారుగా, ఆశా వర్కర్ పండగ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాలభారతి విద్యాలయంలో మాక్ అసెంబ్లీ..



**తల్లాడ, జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్):** స్థానిక బాలభారతి విద్యాలయంలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాక్ అసెంబ్లీ చేశారు. విద్యార్థులే ముఖ్యమంత్రిగా, మంత్రులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. అసెంబ్లీ సమావేశాలను కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంలో బిల్లులు ఎలా ఆమోదం పొందుతాయో, పరిపాలన ఎలా సాగుతుందో అని శాసనసభ సమావేశం ద్వారా వారి వారి నియోజకవర్గంలో సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో, వాదనలు, ప్రతివాదనలు వినిపించారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపల్ తాళ్ళూరి రామారావు, ఇంచార్జ్ యాచమనేని శశాంక్, సోషల్ టీచర్స్ కోపెల రాము, భాస్కరరావు, పాల్గొన్నారు.

## ఆయన బతికే ఉన్నారు..

-మొదటిపేజీ తరువాయి

ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో లేఖ విడుదల చేశారు. పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మరణించారని వెల్లడించింది. వారిలో నలుగురు మావోయిస్టులు కాగా మరో నలుగురు గ్రామస్తులు ఉన్నారని తెలిపింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని మావోయిస్టు పార్టీ పేర్కొంది. జనవరి 16,17వ తేదీల్లో 8వేల మంది భద్రతా బలగాలతో 4 గ్రామాలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని చెప్పింది. జనాల్లో అయోమయం సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారని విమర్శించింది. పోలీసులు బూటకపు ప్రకటనలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసింది. అయితే ఇటీవల దామోదర్ తన సహచరులకు ఫోన్ చేసి క్షేమంగా ఉన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.




## 76వ గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన ఉపరితలం నుంచి ఉపరితలంపై లక్ష్యాలను ఛేదించే ప్రళయ్ బాలిస్టిక్ క్షిపణిని తొలిసారి రిపబ్లిక్ పరేడ్‌లో ప్రదర్శించనున్నారు. ఈసారి ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఢిల్లీ కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకల కోసం పెద్దఎత్తున ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం తొమ్మిదిన్నరకు జాతీయ యుద్ధ స్మారకం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, రక్షణమంత్రి, త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ తదితరులు నివాళుర్పించనున్నారు. అనంతరం కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు మొదలవుతాయి. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఇండోనేసియా అధ్యక్షుడు సంప్రదాయ గుర్రపుబగ్గీలో కర్తవ్యపథ్ చేరుకుంటారు.

**కవాతులో ఇండోనేషియా సైనికులు**

తొలుత జాతీయజెండాను ఆవిష్కరిస్తారు. పదిన్నరకు గణతంత్ర దినోత్సవ కవాతు మొదలవుతుంది. అందులో ఇండోనేసియా సైనికులు కూడా పాల్గొంటారు. 190మంది మిలిటరీ బ్యాండ్, 152మంది మార్చ్‌ఫాస్ట్ చేయనున్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు పూర్తయిన వేళ స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ అనే ఇతివృత్తంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. 16 రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాలు, 10 కేంద్రప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలు ఈ పరేడ్‌లో పాల్గొంటాయి.

## ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక పరిణామం

-మొదటిపేజీ తరువాయి

చోటుచేసుకుంది. ఏసీబీ డిసెంబర్ 19న ఫార్ములా ఈ రేస్ కు సంబంధించిన కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిని నిందితులుగా చేర్చింది. ఏ1 గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, ఏ2 గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3 గా హెచ్ఎండీఏ అధికారి బిఎల్ ఎన్ రెడ్డి లను నిందితులుగా చేర్చింది. కానీ ఈ కేసులో నిధులు వెళ్లిన ఎఫ్ఈవో సంస్థను నిందితుల జాబితాలో చేర్చలేదని గతంలో అనేకసార్లు బీఆర్ఎస్ న్యాయవాదులు కోర్టులో వాదించారు. వారితో పాటు మాజీ మంత్రి కేటీఆర్ సైతం అనేక సందర్భాల్లో ప్రెస్ మీట్ నిర్వహించిన తరుణంలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు.ఎఫ్ఈవోకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. అయితే ఎఫ్ఈవో ను నిందితుల జాబితాలో చేరుస్తారా లేదా సాక్షిగా పరిగణిస్తారా అనే విషయం ఆసక్తిగా మారింది. నిబంధనల ప్రకారం రేస్ నిర్వహించేందుకు చెల్లించాల్సిన డబ్బులను అగ్రిమెంట్‌కు విరుద్ధంగా హెచ్ఎండీఏ చెల్లించిన విషయం తెలిసిందే. అయితే అగ్రిమెంట్ లేకపోయినా చెల్లింపులు ఎవరు చేసిన నిధులు చేరింది మాత్రం ఎఫ్ఈవో సంస్థకే. దీంతో ఈ సంస్థను సాక్షిగా పరిగణిస్తారా లేదా నిందితుల జాబితాలో చేరుస్తారా అన్నదీ ఆసక్తికరంగా మారింది.మరోవైపు ఈ కేసులో మరికొంతమంది సాక్షులను ఏసీబీ విచారిస్తోంది. హెచ్ఎండీఏ లోని పలువురు అధికారుల నుండి ఏసీబీ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. వీరితో పాటు గతంలో ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ కోసం అప్పటి ప్రభుత్వం రెండు కమిటీల ను సైతం నియమించింది. ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు మేనేజింగ్ కమిటీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమిస్తూ జీవోను సైతం జారీ చేసింది. ఆ కమిటీలో ఉన్న సభ్యుల స్టేట్‌మెంట్లను ఇప్పటికే ఏసీబీ రికార్డు చేసింది. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా త్వరలోనే కేటీఆర్ తోపాటు అరవింద్ కుమార్ కు మరో దఫా నోటీసు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది.

## ఆయన బతికే ఉన్నారు..

-మొదటిపేజీ తరువాయి

ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో లేఖ విడుదల చేశారు. పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మరణించారని వెల్లడించింది. వారిలో నలుగురు మావోయిస్టులు కాగా మరో నలుగురు గ్రామస్తులు ఉన్నారని తెలిపింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని మావోయిస్టు పార్టీ పేర్కొంది. జనవరి 16,17వ తేదీల్లో 8వేల మంది భద్రతా బలగాలతో 4 గ్రామాలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని చెప్పింది. జనాల్లో అయోమయం సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారని విమర్శించింది. పోలీసులు బూటకపు ప్రకటనలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసింది. అయితే ఇటీవల దామోదర్ తన సహచరులకు ఫోన్ చేసి క్షేమంగా ఉన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే దామోదర్ క్షేమంగా ఉన్నారని మొదటగా ఏబీఎన్ చెప్పిన విషయం తెలిసిందే.

## ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు

హైదరాబాద్

పథకాల అమలులో నిజమైన లబ్దిదారులకు ఏ ఒక్కరికీ అన్యాయం జరగ కూడదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని కాసింత ఘాటుగా హెచ్చరించారు. నాలుగు పథకాలను ప్రభుత్వం త్వరలో ప్రారంభించనుంది. ఈ క్రమంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు సీఎం.ఆదివారం నుంచి నాలుగు పథకాలను అమలు చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి. సీఎస్ శాంతికుమారి సహా ఇతర విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. తొలుత గ్రామ, వార్డుల సభల గురించి ఆరా తీశారు. వారి నుంచి సమాచారం తీసుకున్నారు. పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు జరగడానికి వీలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా నాలుగు అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేయాలన్నారు. ఒక్కో పథకానికి ఒకొక్కరు చొప్పున నలుగురు అధికారులను నియమించనున్నారు.పథకాలు అమలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు.. ఆపై హెచ్చరిక కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రజలకు ఇవ్వనుంది. లబ్దిదారులకు కచ్చితంగా న్యాయం జరిగాలని, అలాగని అనర్హులకు లబ్ది చేస్తే సహించేది లేదన్నారు. లక్షల్లో దరఖాస్తులు రావడంతో జనవరి 26 నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు. ఇటీవల ట్రాన్స్‌జెండర్స్‌కు పోలీసు శాఖలో ట్రాఫిక్ అసిస్టెంట్స్ గా వారు గౌరవప్రదంగా జీవించేలా నిర్ణయం తీసుకున్నారు. తాజాగా మహిళా సాధికారిత దిశగా అడుగులు వేస్తున్నారు. వారికి ఆర్థిక చేయూత అందించేందుకు రకరకాల స్కీమ్స్ అమలు చేస్తోన్న రేవంత్ రెడ్డి సర్కార్.. మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టబోతుంది. మహిళలంతా వారి కాళ్ల మీద వారు నిలబడాలన్న ఉద్దేశంతో అందరికీ ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంది. ఇందులో భాగంగానే.. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి స్కీమ్ కింద.. మైనారిటీ వర్గాలకు చెంది అర్హత ఉన్న మహిళలకు.. ఫ్రీగా కుట్టు మిషన్లను ఇవ్వనున్నారు. అర్హులైన వారు నేరుగా.. ప్త్రబిబిజూబ://బిణనీఎఎఎబ.ఇఁణణ.ణనీల.తిని కి వెళ్లి అప్లై చేసుకోవచ్చు.అక్కడ ఓపెన్ అయిన ఫారంలో పేరు, రేషన్ కార్డు డిటైల్స్, సంవత్సర ఆదాయం, ఆధార్ నంబర్, పెళ్లి వివరాలు, మొబైల్ నెంబర్, మతం, టైలరింగ్ ట్రైనింగ్ వివరాలు, చదువు వంటి వివరాలు ఫిల్ చేయాలి. ఆ తర్వాత అడ్రెస్ కూడా పూర్తిగా నింపాలి. సంబంధిత సర్టిఫికెట్లు కూడా జత చేయాలి. ముస్లిం, సిక్కు, పార్శీ, బౌద్ధ, జైనులు లాంటి మతాలకు చెందిన మైనార్టీ మహిళలకు ఈ పథకం వర్తిస్తుంది.




## ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రిపబ్లిక్ డే మనకు మరింత ప్రత్యేకమని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందని, ఇది దేశం మొత్తం గర్వించదగ్గ సందర్భమని రాష్ట్రపతి పేర్కొన్నారు. భరతమాత విముక్తి కోసం త్యాగం చేసిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకున్నామని, వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను మార్చుకున్నామని, ఈ ఏడాది కొత్త చట్టాలను రూపొందించి అమల్లోకి తెచ్చామని రాష్ట్రపతి తెలిపారు. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతుందన్నారు. ఇక భారత్ అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా ఎదగడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967